జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడుతుంది.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 11 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 11 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి


Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## బయటపడ్డ ఉగ్ర బంధం

- పాక్‌లో ఒకే వేదికపై హమాస్, లష్కరే తోయిబా అగ్రనేతలు...
- పాక్‌లో లష్కరే తోయిబా నేతలతో వేదిక పంచుకున్న హమాస్ కమాండర్
- హమాస్‌కు కొత్త కార్యక్షేత్రంగా మారుతున్న పాకిస్థాన్
- గాజా సహాయం పేరుతో ఉగ్ర కార్యకలాపాలకు భారీగా నిధుల సేకరణ
- నిఘా సంస్థల కళ్లుగప్పేందుకు డిజిటల్ వాలెట్ల వినియోగం

# జగన్‌కి నాగరికతపై అవగాహన లేదు



- నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియని వ్యక్తి జగన్: సీఎం చంద్రబాబు
- నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్‌కి తెలియదు
- నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు
- దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయి
- ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారు

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరును మరోసారి తప్పుబట్టారు సీఎం చంద్రబాబు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా - మిగతా3లో



## తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్ర

- దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించి నాశనం చేశారు: వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శ
- ముక్కోటి ఏకాదశి నాడు తొక్కిసలాట జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్
- గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారని తీవ్ర విమర్శలు

**తిరుమల**


తిరుమల పవిత్రతను లక్ష్యంగా చేసుకుని, కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు వైసీపీ ముష్కర మూక విష ప్రచారం చేస్తోందని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతోందని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో - మిగతా3లో



## చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి

- మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు
- ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారు
- ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణం
- అజిత్ దోభాల్ కీలక వ్యాఖ్యలు

## చైనా, పాక్‌కు చెక్



- కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయనున్న ఇండియన్ నేవీ..
- కొత్తగా ఏర్పాటు కానున్న నేవీ బేస్..
- ఇప్పటికే అక్కడ ఉన్న డాక్ కాంప్లెక్స్‌కు ఉపయోగపడుతుంది
- ఆధునిక గన్స్, ఆయుధాలు ఉంచేందుకు అవకాశం ఉంది

## శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు

- మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కషి చేయాలి
- లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి



**కాకినాడ**

శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పని తీరుపై ఆరా తీశారు. అత్యవసర - మిగతా3లో

## జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

- ప్రపంచంలో ఎన్నో నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయన్న నారాయణ
- హైదరాబాద్, అమరావతి సచివాలయాలను పోల్చడం సరికాదని వ్యాఖ్య
- అమరావతి ఐకానిక్ టవర్లు చాలా విశాలంగా ఉంటాయన్న మంత్రి

**అమరావతి**

ఏపీ రాజధాని అమరావతిని నదీగర్భంలో నిర్మిస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ విమర్శలు గుప్పించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలెన్నో నదుల ఒడ్డునే ఉన్నాయని... నదీగర్భంలో అమరావతి అంటూ అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతిలో నిర్మిస్తున్న సచివాలయాన్ని హైదరాబాద్ లోని సెక్రటేరియట్ తో పోల్చి చూడటం సరికాదని అన్నారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, వారి సిబ్బంది అంతా ఒకే - మిగతా3లో



# హైవే.. రద్దీ

## కిటకిటలాడుతున్న బస్టాండ్లు



- హైదరాబాద్-విజయవాడ హైవేపై సంక్రాంతి వాహనాల రద్దీ
- ట్రాఫిక్ తప్పాలంటే ఈ దారుల్లో వెళ్లండి
- సంక్రాంతి సందర్భంగా నేషనల్ హైవేలపై భారీగా పెరిగిన వాహనాల రద్దీ
- ఈ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులకు కీలక సూచనలు చేసిన పోలీసులు



# వైసీపీలో అమరావతి రచ్చ

**అమరావతి :** ఏపీ రాజధాని. కోటాది మంది ఆంధ్రుల ఆశల నగరం..అమరావతి చుట్టే ఏపీ రాజకీయం. అప్పటి నుంచి అదే చర్చ. ఇప్పటికీ అదే రచ్చ. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ చేసిన కామెంట్స్.. మరోసారి అమరావతిపై హాట్ డిబేట్‌కు దారితీశాయి. ఏపీ రాజధాని ప్రాంతంగా అమరావతి అనుకూలమైంది కాదన్న జగన్..రాజధానికి మౌలిక సదుపాయాల కొరత ఉందని అన్నారు. లక్షల కోట్ల భారీ ప్రాజెక్ట్ అని కూడా చెప్పుకొచ్చారు.రాజధాని పేరుతో చంద్రబాబు వేలాది ఎకరాల సేకరణ పేరుతో చేస్తున్నది సరైందని కాదని కూడా జగన్ హాట్ కామెంట్స్ చేశారు. సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ మరోసారి రాజధాని అంశాన్ని గెలకడంతో అమరావతి విషయంలో మళ్లీ చర్చ నడుస్తోంది. జగన్ వ్యాఖ్యలు కాస్త పొలిటికల్ డైలాగ్‌వార్‌కు దారితీశాయ్. సీఎం చంద్రబాబుతో సహా మంత్రి నారాయణ..వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడంతో కాక మొదలైంది.అమరావతి రాజధాని విషయం లో వైసీపీ ఆలోచనలు మారుతున్నాయా? లేక మూడు రాజధానుల లైన్‌కే కట్టుబడి ఉన్నారా అనే చర్చ జరుగుతోంది. ఒక్కోసారి ఒక్కో తీరుగా వైసీపీ నేతలు స్పందిస్తున్న తీరు గందరగోళానికి దారితీస్తోందని మండిపడుతున్నాయి కూటమి పార్టీలు. ఓసారి మూడు రాజధానుల ముచ్చటే లేదంటారు. మరోసారి సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంటారు. అమరావతే రాజధాని కానీ..విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటు చేస్తే డెవలప్‌మెంట్‌కు స్కోప్ ఉంటుందని మరో వైసీపీ నేత వాయిస్ వినిపిస్తుంటారు.ఇంతకు ఏపీ రాజధాని అమరావతిపై వైసీపీ స్టాండ్ ఏంటో క్లారిటీ ఇవ్వాలని..జగన్ మాటల్లో కూడా ఈ క్లారిటీ మిస్ అయిందని అంటున్నారు. రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని వ్యతిరేకిస్తున్నారా? రాజధాని నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలను ప్రస్తావిస్తున్నారా? లేక మూడు రాజధానుల నినాదానికే కట్టుబడి ఉన్నారా? ఇదేది స్పష్టత లేదని అంటోంది టీడీపీ. ఓవైపు రాజధాని రైతుల సమస్యలను ప్రస్తావిస్తారు..మరోవైపు లక్షల కోట్ల భారీ ప్రాజెక్ట్ అంటారు. ఇంతకు జగన్ ఉద్దేశమేంటనేది ఎవరికి అంతు చిక్కడం లేదంటున్నారు టీడీపీ నేతలు. ఏపీకి అంటూ ఓ రాజధాని ఉండాలని ప్రజలు కోరుకుంటుంటే..జగన్ మాత్రం ఏదో ఒక ట్విస్ట్ ఇస్తూ చర్చకు..రచ్చకు ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడుతున్నారు.ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా..అమరావతి రైతుల కోరిక ప్రకారం రాజధానికి చట్టబద్దత కోసం..గెజిట్ తెచ్చేందుకు ఏపీ సర్కార్ ప్రయత్నిస్తోంది. ఇలాంటి టైమ్‌లో మాజీ సీఎం జగన్ మరోసారి కన్ఫ్యూజన్ క్రియేట్ చేసేలా..మాట్లాడటం ఏంటని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. మూడు రాజధానుల నినాదంతో ఎన్నికలకు వెళ్లిన వైసీపీ దారుణంగా ఓడిపోయిందని మర్చిపోయారా అంటూ గుర్తు చేస్తున్నారు. విశాఖ ఆర్థిక రాజధాని అంటూ ఉత్తరాంధ్రలో..కనీసం కూటమి అభ్యర్థులకు గట్టి పోటీ ఇవ్వలేకపోయిందని విమర్శిస్తున్నారు.వైసీపీ ఘోర పరాజయానికి రాజధాని అంశం కూడా ప్రధాన కారణమనే విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు. గుంటూరు జిల్లా నుంచి విజయవాడ వరకు వైసీపీ అడ్రస్ లేకుండా పోయిందని..అమరావతిని కాదనుకుని..మూడు రాజధానులు అంటూ కొత్త వివాదం ఎత్తుకోవడమే అందుకు కారణమంటూ వైసీపీపై అటాక్‌కు దిగుతున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా.. ప్రజల అభిప్రాయం..ఆకాంక్షలకు విరుద్దంగా జగన్ మాట్లాడాల్సిన తీరు ఇది కాదంటూ తప్పుబడుతోంది టీడీపీ. రాజధాని విషయంలో వైసీపీనే కన్ఫ్యూజన్‌లో ఉందో..లేక ప్రజలనే కన్ఫ్యూజన్‌లో పెట్టి..హిడెన్ ఎజెండాతో ముందుకు వెళ్తుందో తెలియదు కానీ..ఈ గందరగోళానికి చెక్ పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్.




### రైతులకు మద్దతుగా

అమరావతి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన పై ఒక క్లారిటీ వస్తోంది. ఆ పార్టీకి అమరావతి రాజధాని అనేది శాపంగా మారింది. అమరావతిని కాదని మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకువచ్చే క్రమంలో.. ఒక్క అమరావతి ప్రజలే కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలు వ్యతిరేకించారు. అయినా సరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎంత మాత్రం మార్పు కనిపించడం లేదు. గత కొద్ది రోజులుగా అమరావతి విషయంలో మళ్లీ కలుగజేసుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే అమరావతి రైతులు ఇప్పుడు భయపడుతున్నారు. రెండో విడత భూ సమీకరణకు రకరకాల షరతులు పెడుతున్నారు. అయితే దీని వెనుక ఉన్న కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే 2019 నుంచి 2024 మధ్య వారికి చుక్కలు చూపించింది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అందుకే ఇప్పుడు అమరావతి రైతులు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేస్తున్నారు.ఇంకా కూటమి ప్రభుత్వానికి మూడేళ్ల వ్యవధి ఉంది. ఇప్పుడు తీసుకున్న భూములకు బదులు రిటర్నబుల్ ఫ్లాట్స్ అభివృద్ధి చేయాలన్నది ఈ షరతు. అలా చేయకపోతే మూడు సంవత్సరాల్లో ఐదు లక్షల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే ఎన్నికలు జరుగుతాయి. పొరపాటున మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ పరిస్థితి వారికి తెలుసు. అందుకే కూటమి ప్రభుత్వం ఎదుట ఈ కీలక ప్రతిపాదన పెడుతున్నారు. ఒకటి కూటమి ప్రభుత్వానికి హెచ్చరించినట్లు అవుతుంది. ముందే జాగ్రత్త పడినట్లు అవుతుంది.అమరావతి రైతుల్లో భయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కారణం. మళ్లీ ఇప్పుడు ఆ పార్టీ కొత్త పల్లవి అందుకుంటుంది. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి అమరావతి రైతులకు ఎంతలా ఇబ్బంది పెట్టాలో అంతలా పెట్టారు. ఇప్పుడు రైతుల భయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్వాన్స్‌గా తీసుకుంటుంది. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి ప్రస్తావన తెచ్చేందుకు భయపడేది. కానీ అదనపు భూ సమీకరణకు ప్రభుత్వం దిగడంతో రైతుల నుంచి ఒక రకమైన ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అయితే దానిని అసంతృప్తిగా భావిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అది అసంతృప్తి కాదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై భయం అన్న విషయం మరిచిపోతోంది. అమరావతి ప్రాంత రైతులు ప్రత్యామ్నాయంగా జగన్మోహన్ రెడ్డిని చూడరు. అవసరం అనుకుంటే ఏ చిన్న పార్టీ కైనా అక్కడ అవకాశం ఇస్తారే కానీ.. అమరావతి రైతులపై ఎంత ప్రేమ వలకబోసినా వారు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంత మాత్రం ఛాన్స్ ఇవ్వరు. ఇది ముమ్మాటికి వాస్తవం.

# ఏపీలో కారవాన్ టూరిజం ప్రారంభం..
# ఎంచక్కా 4 మార్గాల్లో ప్రయాణం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కారవాన్ టూరిజం ప్రారంభమైంది. ఏపీటీడీసీ పోర్టల్ ద్వారా వీటిని బుక్ చేసుకుని టీవీ, ఫ్రిజ్, వాష్‌రూమ్ వంటి సదుపాయాలతో ప్రయాణించవచ్చు.మీకు కారవాన్ అనగానే సెలబ్రిటీలు, ముఖ్యంగా సినీ ప్రముఖులు గుర్తుకొస్తారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం పర్యారక రంగానికి ఊతమిచ్చేందుకు కారవాన్ టూరిజాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు కూటమి ప్రభుత్వం మొదటి సారిగా కారవాన్ వాహనాలను అందుబాటులోకి తీసుకువ చ్చింది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గోవాల వంటి రాష్ట్రాల తరహాలోనే ఏపీలో కూడా పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ఓజీ డ్రీమ్ లైనర్స్, ఇండియా లక్సీ కారవాన్ ఒఒఖ అనే రెండు సంస్థలను ఎంప్యానల్ చేసింది. ప్రస్తుతం ఈ సంస్థలు 5, 6 సీట్లు, 10-12 సీట్ల సామర్థ్యం కలిగిన నాలుగు వాహనాలను నాలుగు ప్రధాన మార్గాల్లో నడుపుతున్నాయి. ఆసక్తి గల పర్యాటకులు వీటిని నేరుగా ఏపీటీడీసీ పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నుండి భీమవరం, దిండి వరకు ప్రత్యేకంగా 6 రోజుల ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ ధర రూ.3.50 లక్షలుగా నిర్ణయించారు. జనవరి 10, 11, 12 తేదీల్లో బుకింగ్ చేసుకున్న వారికి ఆ రోజు నుండి ఆరు రోజుల పాటు ఈ ప్రయాణం సాగుతుంది. పండుగ సెలవుల్లో వినూత్నంగా ప్రయాణించాలనుకునే పర్యాటకుల కోసం హైదరాబాద్ నుండి 4 కారవాన్ వాహనాలు అందుబాటులో ఉంచారు.ఈ కారవాన్ టూరిజంలో భాగంగా పర్యాటకుల సౌకర్యార్థం సకల వసతులు కల్పించారు. పగటిపూట



పర్యాటక ప్రాంతాలను సందర్శించి, రాత్రి వేళల్లో కారవాన్‌లోనే నిద్రించేలా సీట్లను పడకలుగా మార్చుకునే వీలుంటుంది. వీటిలో టీవీ, ఫ్రిజ్, వాష్‌రూమ్ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి. భోజనం కోసం పర్యాటకుల కోరిక మేరకు నచ్చిన హోటళ్ల వద్ద వాహనాన్ని ఆపుతారు. అయితే భోజన ఖర్చులు ప్రయాణికులే భరించాల్సి ఉంటుంది. భద్రత దృష్ట్యా రాత్రి సమయాల్లో ఈ వాహనాలను పర్యాటక శాఖ హోటళ్లు లేదా ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల ప్రాంగణాల్లో పార్కింగ్ చేస్తారని తెలిపారు.

**కారవాన్ టూరిజం నాలుగు రూట్లు ఇవే..**

రూట్ 1: విశాఖపట్నం నుంచి అరకు, లంబసింగి (ఒకటిన్నర రోజు)
ప్యాకేజీ ధర 42,500 రూపాయలుగా నిర్ణయించారు (10-12 సీట్ల కారవాన్), రూ.31,500 (5 నుంచి 6 సీట్లు)

రూట్ 2: విశాఖపట్నం నుంచి సింహాచలం, అన్నవరం, పిఠాపురం, ద్రాక్షారామం, సామర్లకోట, మీదుగా వాడపల్లి (ఒకటిన్నర రోజు)
ప్యాకేజీ ధర రూ.42,500 గా నిర్ణయించారు (10 నుంచి 12 సీట్ల కారవాన్), రూ.31,500 (5 నుంచి 6 సీట్లు)

రూట్ 3: హైదరాబాద్ నుంచి ఏపీలోని గండికోట (రెండు రోజుల టూర్)
ఈ ప్యాకేజీ ధర రూ.85,000 (10 నుంచి 12 సీట్లు), రూ.64,000గా (5, 6 సీట్లు) నిర్ణయించారు.

రూట్ 4: హైదరాబాద్ నుంచి సూర్యలంక (రెండు రోజులు టూర్)
10 నుంచి 12 సీట్లకు ప్యాకేజీ ధర రూ.85,000 కాగా, 5-6 సీట్లకు రూ.64,000గా ప్రకటించారు.

ఈ కారవాన్ టూరిజం సక్సెస్ అయితే త్వరలో మరిన్ని కారవాన్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. మరిన్ని మార్గాల్లో కారవాన్ టూరిజాన్ని ప్రోత్సహించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

## శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారుం దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు.. తదితర అంశాలను పోలీస్ అధికారులు పవన్ కళ్యాణ్ వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కషి చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు.

## జగన్‌కి నాగరికతపై అవగాహన లేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. 'ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామనడానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ తిరుమల క్షేత్రాన్ని భ్రష్టు పట్టించిందని, ఇప్పుడు కూడా తమ నీచ రాజకీయాలను వీడటం లేదని ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి సుభాష్ విమర్శించారు. దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించి, దర్శనాలను వ్యాపారంగా మార్చే వారిని పాలకమండలిలోకి తీసుకురావడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. గతంలో కొందరు నేతలు తమ అనుచరులతో కలిసి... డబ్బులు తీసుకుని 30-40 మందిని దర్శనాలకు తీసుకెళ్లిన ఘటనలు బహిరంగ రహస్యమని అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తూ వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించారని తెలిపారు. ఇటీవల ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా, ఎక్కడా చిన్న అపశ్రుతి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్తర ద్వార దర్శనం జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఒక చిన్న ఫోటోను అడ్డం పెట్టుకుని వైసీపీ నేతలు, వారి అనుబంధ మీడియా తొక్కిసలాట జరుగుతోందంటూ భయాన్ని సృష్టించేందుకు ప్రయత్నించాయని, ఇది పూర్తిగా విష ప్రచారమేనని మండిపడ్డారు. శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలో చిన్న పొరపాటు జరిగినా హిందువులు తమ ఇంట్లో జరిగినట్టే భావిస్తారనే స్పృహ వైసీపీకి లేకపోవడం దారుణమన్నారు. లడ్డూ ప్రసాదం, కల్తీ నెయ్యి విషయంలో సిట్ విచారణలో బంగారం, నగదు పట్టుబడినప్పుడు నాటి ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా మాట్లాడటం హిందూ ధర్మంపై ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. వైకుంఠ ఏకాదశి నాడు ప్రశాంతంగా జరిగిన దర్శన క్రమాన్ని చెడగొట్టేందుకు భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి మీడియా ద్వారా దుష్ప్రచారం చేయించారని మంత్రి సుభాష్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తర్వాత భూమన ప్రెస్ ముందుకు వచ్చి ఏడుపు నటించడం సిగ్గుచేటన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం వైసీపీ దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయాల్లో శాస్త్రబద్ధంగా జరిగిన పునఃప్రతిష్ఠలకు కూడా రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారని విమర్శించారు. గత వైసీపీ హయాంలో ఆలయాల పేరుతో అక్రమ వసూళ్లు, నకిలీ ఖాతాలు, రథాల నిర్మాణం పేరుతో చెక్కుల దుర్వినియోగం జరిగాయని, విజిలెన్స్ విచారణలో అధికారులు సస్పెండ్ అయ్యారని గుర్తు చేశారు. బంగారు చీరల వ్యవహారం, తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడీ వంటి అనేక అవినీతి ఘటనలు వారి పాలనలోనే జరిగాయని, కోట్ల రూపాయల విలువైన తలనీలాలు అక్రమంగా విదేశాలకు తరలించిన కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి ఆలయంలో ఫీడ్‌బ్యాక్ బుక్స్ ఏర్పాటు చేయగా 99 శాతం సానుకూల స్పందన వచ్చిందని మంత్రి చెప్పారు. ఈసారి దుర్గమ్మ ఆలయానికి 16 లక్షల మంది భక్తులు వచ్చినా, వీఐపీ దర్శనాలు తగ్గించడంతో తోపులాట లేకుండా దర్శనం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్, ఫాస్ట్‌ట్యాగ్ డేటా ఆధారంగా కుట్రదారులను క్షణాల్లో పట్టుకుంటున్నామని హెచ్చరించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు దేవుడి పట్ల భయం, భక్తితో వ్యవహరించాలని, ఆలయాలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, దేవుడు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీకి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుణ్ని కోరుకుంటున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

## హాట్ టాపిక్‌గా వైసీపీ నేతల ఆస్తులు

**విజయవాడ :** గత పదేళ్ల కాలంలో ఎంపీల ఆస్తుల్లో జరిగిన మార్పులపై ఏడీఆర్ సంస్థ చేసిన తాజా అధ్యయనం దేశ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 2014 నుంచి 2024 వరకు వరుసగా మూడు సార్లు గెలిచిన 102 మంది ఎంపీల ఆస్తుల వివరాలను ఈ సంస్థ విశ్లేషించింది. ఈ అధ్యయనంలో అత్యంత వేగంగా ఆస్తులు పెరిగిన ఎంపీల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కీలక స్థానాల్లో నిలవడం విశేషంగా మారింది.టాప్ మూడు ఎంపీల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారే కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాదు, ఆ ఇద్దరూ ఒకే రాజకీయ పార్టీ అయిన వైసీపీకి చెందిన వారు కావడం మరింత ఆసక్తికర అంశం. రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మిథున్ రెడ్డి ఆస్తులు పదేళ్లలో ఏకంగా 550 శాతం పెరిగినట్లు ఏడీఆర్ వెల్లడించింది. 2014లో ఆయన ఆస్తులు సుమారు రూ.22 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.66 కోట్లకు చేరాయి. 2024లో ఇవి రూ.146 కోట్లకు పెరిగినట్లు అఫిడవిట్‌లో నమోదైంది. ఈ వేగవంతమైన పెరుగుదలతో దేశవ్యాప్తంగా అత్యధికంగా ఆస్తులు పెరిగిన ఎంపీల్లో ఆయన మూడో స్థానంలో నిలిచారు.ఇక కడప లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆస్తులు కూడా గణనీయంగా పెరిగాయి. 2014లో ఆయన ప్రకటించిన ఆస్తుల విలువ రూ.7 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.18 కోట్లకు చేరింది. 2024 ఎన్నికల సమయంలో ఇవి రూ.40 కోట్లుగా నమోదయ్యాయి. ఆస్తుల పెరుగుదల పరంగా చూస్తే ఆయన దేశంలో 15వ స్థానంలో నిలిచినట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది.ఈ ఇద్దరిని మించి టాప్ స్థానంలో నిలిచిన ఎంపీ జార్ఖండ్‌కు చెందిన విజయ్ కుమార్ హన్సదక్ అని అధ్యయనం స్పష్టం చేసింది. జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి చెందిన ఈ నేత రాజ్ మహల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014లో ఆయన ఆస్తులు కేవలం రూ.68.63 లక్షలుగా ఉండగా, 2024 నాటికి రూ.6 కోట్లకు పెరిగాయి. ఇది దాదాపు 804 శాతం పెరుగుదలగా ఏడీఆర్ లెక్కించింది.తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆస్తులు కూడా పదేళ్లలో 488 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఆయన 24వ స్థానంలో నిలిచారు. ఇక ఏపీ నుంచి టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎంపీ, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆస్తులు 177 శాతం పెరిగాయి. పెరుగుదల పరంగా ఆయన 28వ స్థానంలో ఉన్నారు.ఇదిలా ఉండగా, ఆస్తులు తగ్గిన అరుదైన ఉదంతంగా కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ పేరు వినిపిస్తోంది. గుజరాత్‌లోని నవ్‌సారి నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఆయన ఆస్తులు పదేళ్లలో 47 శాతం తగ్గినట్లు తేలింది. 2014లో రూ.74.47 కోట్లుగా ఉన్న ఆయన ఆస్తులు 2024 నాటికి రూ.39.49 కోట్లకు తగ్గాయి.

## జీపు జాతను జయప్రదం చేయండి : సిపిఐ



**డోన్ ప్రజా జ్యోతి** : భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల ముగింపు సభ విజయవంతనికై నంద్యాల జిల్లాలో చేపడుతున్న జీపు జాతాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య, మోట రాముడు పిలుపునిచ్చారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం లో వేలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపు ప్యాపిలి నుంచి ప్రారంభమయ్యే జీపు జాత ను ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు నాయకత్వం వహిస్తూ ప్రారంభిస్తారని తెలిపారు. 10 గంటలకు ప్యాపిలిలో ప్రారంభం అయ్యే జీపు జాత డోన్ కు 11:30 కు చేరుకుంటుందని పార్టీ శ్రేణులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి వేశారు. పేద ప్రజల బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేయడంలో కార్మికుల కర్షకుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేద ప్రజలకు వేలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కన్వీనర్ కమిటీ సభ్యులు ఎన్ కె రామ మోహన్, ఎస్ పులి శేఖర్,జి అబ్బాస్, చంద్రశేఖర్ ఏఐటియుసి డోన్ అధ్యక్షులు ఎస్ అన్వర్ హుస్సేన్ ఆటో యూనియన్ డోన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల,లక్ష్మదేవి, వనం లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టు నుంచి కిందపడి గాయాలు

### వైద్య ఖర్చులకు కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 10: నియోజకవర్గం ఇంచార్జ్ :** రోళ్ల :మండలం లోని గుడ్డు గురికి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఈరన్న కుమారుడు భాస్కర్ కొబ్బరి నీళ్లు తాగేందుకు చెట్టెక్కిన సమయంలో కాలు జారి కింద పడి పోయాడు. ఈ ప్రమాదంలో అతని ఎడమ కాలు, వెన్నుముక విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శరీరం మొత్తం తీవ్రంగా దెబ్బతినడంతో భాస్కర్‌ను స్థానికంగా రోళ్లలో ప్రాథమిక చికిత్సకు తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసు ప త్రికి, అక్కడి వైద్యుల సూచన మేరకు బెంగళూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తు తం భాస్కర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.భాస్కర్ కుటుంబం ఆర్థికంగా వెనుకబడినదిగా తెలిసింది. వైద్య ఖర్చులు భరిం చలేని స్థితిలో ఉన్న కుటుంబానికి గ్రామస్థులు, బంధువులు సహాయం చేయాలని కోరుతు న్నారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## రాజగోపాలరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ స్పీకర్



**టెక్కలి,ప్రజాజ్యోతి న్యూస్ :**టెక్కలి హరిచంద్రపురం కూడలిలో ఉన్న డాక్టర్ రాజగోపాల్ రావు విగ్రహానికి పూల మాలలు వేసి మాజీ స్పీకర్, పార్లమెంటరీ సమన్వయకర్త ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పూలమాలలు వేసి నివాళులర్పించారు .వీరితోపాటు స్థానిక సర్పంచ్ గురుగుబెల్లి కేశవరావు , ఎంపీటీసీ లు బగాది దివాకర్ పూజారి సత్యం ఆధ్వర్యంలో రాజగోపాల్ రావు విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు .ముందుగా తమ్మినేని సీతారాం కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో తమ్మినేని కి పూలమాలలు వేసి దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల జడ్పిటిసి సనపల నారాయణరావు పొందూరు మండల వైయస్సార్ పార్టీ మాజీ అధ్యక్షులు పప్పల రమేష్ కాలింగ కమ్యూనిటీ నాయకులు సూర్యం అదేవిధంగా స్థానిక నాయకులు బిల్లంగి నారాయణరావు,సీపాన రామారావు కూన డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటుకున్న విద్యార్థి శ్రియాన్స్ నాయుడు

- జిల్లా స్థాయి స్పార్క్ టాలెంట్ టెస్ట్ లో రెండవ ర్యాంకు
- అభినందనలు తెలిపిన స్కూల్ యాజమాన్యం ,తల్లిదండ్రులు




**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:**జి సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన విద్యార్థి మక్కా శ్రియాన్స్ నాయుడు తన ప్రతిభ చాటుకున్నాడు. రాజాం ప్రభాకర్ స్కూల్ ఆధ్వర్యంలో స్పార్క్ అకాడమీ గతంలో డిసెంబర్ 14 న నిర్వహించిన జిల్లా స్థాయి స్పార్క్ టాలెంట్ టెస్ట్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో రాష్ట్ర తూర్పు కాపు అద్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు తనయుడు అయినటువంటి శ్రియాన్స్ నాయుడు రెండవ ర్యాంకు సాధించాడు. దీంతో జిల్లా స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించినందుకు గాను ప్రభాకర్ స్కూల్ అకాడమీ యాజమాన్యం సర్టిఫికెట్ అందజేసి మెమెంటోతో సత్కరించారు. దీంతో తల్లిదండ్రులు మక్కా సాయిబాబు నాయుడు,తులసి నాయుడు ,స్కూల్ యాజమాన్యం ,.మక్కా అప్పలనాయుడు ,సరళ ,కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

## అంగరంగ వైభవంగా గూటూరు వరలక్ష్మి 75వ జన్మదిన వేడుకలు..

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు..

**ఆత్మకూరు జనవరి 10,ప్రజా జ్యోతి న్యూస్:** ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు గారి అమ్మగారైన గూటూరు వరలక్ష్మ 75వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ శుభ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు రాజకీయ రంగంలోని ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు హాజరై గూటూరు వరలక్ష్మ గారికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ , సహచర ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వేడుకలలో పాల్గొని గూటూరు వరలక్ష్మ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆమె కుటుంబానికి శుభాభినందనలు తెలుపుతూ, దేవుని కృపతో ఆమె దీర్ఘాయుష్షుతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.





## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకం

### ట్రైనింగ్ డిఎస్పి రాజా సింహారెడ్డి

**ప్యాపిలి జనవరి 10 ప్రజాజ్యోతి:** ప్యాపిలి మండలం కలచట్ల, చిన్నపుద్దిల్లా, పెద్ద పుద్దేళ్ల గ్రామాలలో ట్రైనింగ్ డిఎస్పి రాజా సింహారెడ్డి, సీఐ వెంకట రామి రెడ్డి, ఎస్సై నాగార్జున తదితర పోలీసు అధికారులు సందర్శించారు. గ్రామలలో పరిస్థితులపై, రోడ్డు ప్రమాదాలపై స్థానికులతో చర్చించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. డ్రైవింగ్ చేసేవారు ఒక్క నిమిషం ఆలోచించాలని, వాహనదారులు మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని నెమ్మదిగా గమ్యం చేరుకోవాలని సూచించారు. అతివేగము ప్రమాదకరమని,రోడ్డు భద్రత నియమ నిబంధనలు వాహనదారులు పాటించాలని తెలిపారు.అలాగే కలచట్ల బీసీ కాలనీ లో రోడ్ల మీద నీటిని పోయారాదు విచ్చలవిడిగా నీరు పారాబోచే వారికి హెచ్చరిక చేయడం జరిగింది.ఒక వారం తరువాత ఇలాగే ఉంటే అటువంటి వారి పై కేసులు పెడతాం అని చెప్పడం జరిగింది కావున ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలి అన్నారు. ఇంటిముందు ఇంకుడు గుంతలు తీసుకోవాలి అని తెలిపారు. ప్రజలు భీమన్న, మాజీ సర్పంచ్ పుల్లన్న, లింగమయ్య తదితరులు గ్రామం లో రోడ్లు వేశారు కానీ కాలువలు నిర్మించడం లేదని కాలువలు లేక నీటిని రోడ్ల మీద పోస్తున్నారు అని ప్రజలు తెలిపారు ఎలాగైనా కాలువలు ఏర్పాటు చేయాలి అని తెలిపారు.





## కోత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**టెక్కలి ,ప్రజాజ్యోతి న్యూస్ :**టెక్కలి మండలం పెద్దసాన గ్రామంలో కోత మురళి కుటుంబాన్ని మాజీ స్పీకర్, పార్లమెంటరీ సమన్వయ కర్త ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు.మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత చిన్నబాబు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన తమ్మినేని సీతారాం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి తన ప్ర గాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్సీ దు వ్వాడ శ్రీనివాస రావు , హెచ్చెర్ల జడ్పీటీసీ సనపల నారా యణ రావు, పొందూరు మాజీ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్, కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కోటబొమ్మాళి వైస్సార్ పార్టీ నాయ కులు దివాకర్, ఎచ్చెర్ల నాయకులు పైడి సాంబామూర్తి గురుగుబెల్లి గిరి కళింగ కుల నాయ కులు సూర్యం కణితి అప్పలనాయుడు, బుడుమూరు శ్రీరామ మూర్తి డా' పి జె నాయుడు మరి యు టెక్కలిమండల వైస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## పురుషోత్తపట్నంలో భద్రాద్రి రామయ్య 'విలాసోత్సవం'..ఆధ్యాత్మిక వైభవం!





**ఎటపాక,జనవరి 10, ప్రజాజ్యోతి:** దక్షణ అయోధ్య భద్రాచల క్షత్ర రామయ్య దివ్య లీలలో భాగమైన 'విలాసోత్సవం' కార్యక్రమం పోలవరం జిల్లా,ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో శనివారం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామంలోని శ్రీ గోకులరామం వేదికగా హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుక ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక శోభతో అలరారింది.విలాసోత్సవం సందర్భంగా సీతారామచంద్ర స్వామి వారిని విశేషంగా అలంకరించి,శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామి వారి సేవలు వైభవంగా సాగాయి.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా కూచిపూడి,కథకేళి, భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ముగిసిన తర్వాత భక్తులకు భారీగా తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.నిర్వాహకులు హరిచంద్ర నాయక్ మాట్లాడుతూ.. "భద్రాద్రి రాములవారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతం.గత ఆరు సంవత్సరాలుగా పురుషోత్తపట్నంలో ఈ విలాసోత్సవాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నాం .ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండటం స్వామివారి పట్ల వారికున్న భక్తికి నిదర్శనం" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డితో పాటు బుద్ధ ఆదినారాయణ,తాళ్లూరి చిట్టిబాబు,వల్లభనేని చందు, చావ లక్ష్మనారాయణ,జక్కం ప్రసాద్,సోమశేఖర్,పూనెం కృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి,కుందూరు రామిరెడ్డి, మూర్తల రామిరెడ్డి,అర్తిమల్ల రామచంద్రరావు,రేపాక రాంబాబు,తిప్పన సిద్ధులు, ప్రబోధ్ కుమార్, డాక్టర్ సుదర్శన్,డాక్టర్ జయభారతి తదితరులు పాల్గొన్నారు. పురుషోత్తపట్నం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక క్రతువును విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శకంగా నిలవాలి

### విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేయండి

### రాష్ట్ర మైనార్టీ,న్యాయశాఖామాత్యులు - ఎన్ ఎమ్ డీ .ఫరూక్



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించేలా కృషి చేయాలని అలాగే ఉపాధ్యాయ సంఘాలు విద్యాప్రమాణాలను పెంపొందించటానికి పాటు పడాలని రాష్ట్ర మైనార్టీ,న్యాయశాఖామాత్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్ కోరారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ క్యాలెండర్లను మంత్రి ఫరూక్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శక ధోరణితో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాషోపాధ్యాయ సంస్థ నంద్యాల జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కార్యదర్శి వుశేన్ మియ్యా, సంఘనాయకులు వెంకటరాముడు, నబీసా, దామోధర్ ,నరేంద్ర,రఫీ, హబీబుల్లా,నబీసా, బుచ్చిబాబు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర నబి రసూల్ శేషఫణి, డా.నీలం వెంకటేశ్వర్లు,మాబుబాష, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## కోతులగుట్టలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన

### రూ.30 లక్షలతో నూతన భవనం నిర్మాణం



**కూనవరం,జనవరి 10 (ప్రజాజ్యోతి):**కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలో సీహెచ్‌సీ ప్రక్కన రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు.రాష్ట్ర విభజన అనంతరం ఆరు నెలల క్రితమే కోతులగుట్ట సీహెచ్‌సీలో ఆయుర్వేద వైద్యాధికారిని ప్రభుత్వం నియమించిందని తెలిపారు .ప్రత్యేక భవనం లేని కారణంగా ఇప్పటివరకు సీహెచ్‌సీలోని ఒక గదిలోనే ఆయుర్వేద ఆసుపత్రి సేవలు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు .ఇటీవల ఆయుర్వేద వైద్య సేవలకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ప్రత్యేక భవనం అవసరం ఏర్పడిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి ఆయుర్వేద ఆసుపత్రికి ప్రత్యేక భవనం నిర్మాణానికి రూ.30 లక్షల నిధులను మంజూరు చేసిందని, ఈ ఏడాది మార్చి నెలలోపు నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పీటీసీ గుజ్జా విజయ, సర్పంచ్ కారం పార్వతి, మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు, జనసేన మండల నాయకుడు దాసరి నరేంద్ర, బీజేపీ సీనియర్ నాయకుడు నోముల రామారావు పాల్గొన్నారు.అలాగే తహసీల్దార్ ధర్మేంద్ర, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా. కె. మహేష్‌బాబు, డా. తేజ, డా. ప్రజ్వల, ఆయుర్వేద వైద్యురాలు డా. షామీన్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, గుజ్జా బాబు, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు తదితరులు హాజరయ్యారు.

# గండికోట ఉత్సవాలకు..సాదర ఆహ్వానం

**పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**ఈ నెల 11, 12, 13 తేదీలలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి**




**జనవరి 10 డాక్టర్ ప్రతాప్ (ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్)** మన గత చరిత వైభవాన్ని, సంస్కృతి సంప్రదాయాలకు దర్పణం పట్టే.. గండికోట ఉత్సవాలు -2026 లకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా, బంధు మిత్రులతో తరలి రావాలని.. జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్, టూరిజం కౌన్సిల్ చైర్మన్ డా.శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ లోని విసి హాలులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో.. గండికోట ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని, అందరూ భాగస్వామ్యం కావాలని ఆహ్వానం పలుకుతూ.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైఎస్ఆర్ కడప జిల్లా చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా అత్యంత వైభవంగా కన్నుల పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గండికోట ఉత్సవాలు-2026 లను నిర్వహిస్తోంది. చారిత్రిక వైభవాన్ని చాటి చెప్పేలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం గండికోట ఉత్సవాలు-2026 లను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ఈ ఉత్సవాలను అత్యంత ప్రాధాన్యతతో జనవరి 11, 12, 13వ తేదీల్లో మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో వైభవంగా నిర్వహిస్తున్నాం. ఈ ఉత్సవాలలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకునేలా అన్ని కార్యక్రమాలను రూపొందించాం.

మొదటి రోజు (11-01-2026) కార్యక్రమాలు :

సాయంత్రం 4:00 - 5:30 గం.వరకు - శోభాయాత్ర

సాయంత్రం 5:30 గం.లకు - గండికోట ఉత్సవాలు-2026 ప్రారంభోత్సవం

సాయంత్రం 6:30 - 7:00 గం.వరకు - గండికోట వారసత్వం, ఘన చరిత్ర...ప్రముఖ సినీ గీత రచయిత శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గేయాలాపన, చరిత్రకారులు శ్రీమతి డా. సగిలి సుధారాణి, శ్రీ తవ్వ ఓబుల్‌రెడ్డి ప్రసంగం

రాత్రి 7:10 - 7.20 గం. వరకు - గండికోట థీమ్ డ్యాన్స్

రాత్రి 7:20 - 7:35 గం. వరకు - థిల్లానా కూచిపూడి నృత్యం

రాత్రి 7:35 - 7:55 గం. వరకు - ముషాయిరా కవి సమ్మేళనం

రాత్రి 7:55 - 8:15 గం. వరకు - సౌండ్ ఒ లేజర్ లైట్ షో

రాత్రి 8:15 - 9:45 గం. వరకు - నేపథ్య గాయని మంగ్లీచే సంగీత కచేరీ

రాత్రి 9:45 - 10:00 గం. వరకు - స్కై లాంతర్ ఫెస్టివల్

2వ రోజు (12-01-2026) కార్యక్రమాలు :

ఉదయం 10:00 - మ.2:00 గం.వరకు - గైడెడ్ హెరిటేజ్ వాక్

అడ్వెంచర్ యాక్టివిటీస్ - హెలిరైడ్, పారామోటార్ గ్లైడింగ్ మొదలైనవి.

గ్రామీణ క్రీడా కార్యక్రమాలు - వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ,కవిత్వం, కథలు చెప్పడం, ఫోటోగ్రఫీ, స్కెచింగ్, పెయింటింగ్, వి.లాగింగ్, వంటల పోటీలు.

సాయంత్రం 4:00 - 5:00 గం. వరకు - కథ సదస్సు ఒ గండికోట వైభవంపై డీకే, చదువుల బాబు, పి.బాలాజీ, తవ్వా ఓబుల్ రెడ్డి, వై.మధుసూధన గారిచే ప్రసంగాలు.

సాయంత్రం 5:00 - 7:45 గం. వరకు - సాంస్కృతిక కార్యక్రమాలు,కూచిపూడి, బుర్రకథ, హరికథ, మ్యాజిక్ షో, అన్నమయ్య సంకీర్తనలు, తోలుబొమ్మలాట మొదలైనవి.

రాత్రి 7:45 - 8:15 గం. వరకు - సౌండ్, లైట్ ఒ లేజర్ షో

రాత్రి 8:15 - 9:45 గం. వరకు - రామ్ మిర్యాల చే మ్యూజికల్ నైట్ ప్రదర్శన

3వ రోజు (13-01-2026) కార్యక్రమాలు :

ఉదయం 10:00 - మ. 2:00 గం. వరకు - అడ్వెంచర్ యాక్టివిటీస్ - హెలిరైడ్, పారామోటార్ గ్లైడింగ్, కవిత్వం, కథ చెప్పడం, ఫోటోగ్రఫీ, స్కెచింగ్, పెయింటింగ్, వి.లాగింగ్, వంటల పోటీలు

సాయంత్రం 4:00 - 7:00 గం. వరకు - సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రి, జానపద గేయాలు, చెక్క భజన, క్లాసికల్ డాన్స్, యక్ష గానం, బృందావనం

సాయంత్రం 7:00 గంటలకు - సౌండ్, లైట్ ఒ లేజర్ షో

రాత్రి 7:20 - రాత్రి 9:00 గం. వరకు - శివమణి చే మ్యూజికల్ నైట్ ప్రదర్శన

రాత్రి 9:00 గంటలకు - ఫైర్ వర్క్స్

రాత్రి 9:05 - 9:30 గం. వరకు - గండికోట ఉత్సవాల ముగింపు వేడుక

గండికోట ఉత్సవాల నిర్వహణలో భాగంగా పర్యాటకులకు, సందర్శకులకు మరింత వినోదాన్ని, ఆహ్లాదాన్ని అందించే విధంగా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వివిధ రకాలైన సాంస్కృతిక, సాహిత్య, సంప్రదాయ, సాహస క్రీడా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా.. దాదాపు 15 నిమిషాల నిడివితో 270డీ దృశ్య కోణంలో ఐమాక్స్ థియేటర్ కంటే అత్యంత అద్వాన్స్ స్క్రీన్ అనుభూతితో గండికోట ఘన చరిత్రను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించేందుకు ఉచిత దృశ్యశ్రవణ డోమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. 11వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ప్రత్యేకించి యువతకు, చరిత్రకారులకు, కళాకారులు, చిత్రకారులు, సాహితీ ప్రియులు, కథకులు, రచయితలు, వాగ్గేయ కారులకు వారివారి అభిరుచులకు తగ్గట్టు చక్కటి కార్యక్రమాలను రూపకల్పన చేయడం జరిగింది. అంతేకాకుండా సాంస్కృతిక, గ్రామీణ క్రీడలు, సాహస (అడ్వెంచర్) క్రీడలు, గండికోట పెన్నా నదీ లోయలో బోటింగ్, రోప్ వే, కోట పరిసర ప్రాంతాల్లో ట్రెక్కింగ్ వంటి సదుపాయాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. సందర్శకులకు గండికోట ప్రకృతి అందాల వీక్షణంతో పాటు.. ఉత్సాహవంతులైన వారిని ఉత్సవాల్లో కూడా భాగస్వామ్యం చేస్తూ.. ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం, కథలు చెప్పడం, సంప్రదాయ క్రీడలు, సంప్రదాయ వంటరుచులు మొదలైన వివిధ రకాల పోటీలను కూడా నిర్వహించి చివరిరోజు బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుంది. గండికోట చారిత్రక సౌరభాలను, చుట్టుపక్కల ప్రకృతి అందాలను, పర్యాటక విశేషాలను 360డీ కోణంలో విహంగ వీక్షణం ద్వారా చూసేందుకు హెలికాప్టర్ ద్వారా ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున ఛార్జీలతో హెలిరైడ్ సదుపాయాన్ని కల్పించడం జరిగింది. వీటితోపాటు ఎయిర్ బెలూన్, పారాచూట్ విహంగ పయనం ద్వారా కోట పరిసరాలు, ఎర్రమల కొండల అందాలు, మంద్రంగా ప్రవహించే పెన్నానదీ ప్రవాహం, మైలవరం, గండికోట రిజర్వాయర్ ల బ్యాక్ వాటర్ సోయగాలు, కొండలపై గాలి మరలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. మన కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గ్రామీణ చేతి వృత్తి కళాకారులు రూపొందించిన అనేక రకాలైన ఉత్పత్తులు, హ్యాండ్లూమ్స్, ఇలా అన్ని రకాలతో 25 సంప్రదాయ కళారూపాల ప్రదర్శన లతో పాటు గ్రామీణ రుచులతో 35 పిండి వంటల విక్రయ శాలలను కూడా ఏర్పాటు చేయడమైనది. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన వేదికలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఉత్సవాలకు వచ్చే సందర్శకులకు స్థానిక రుచులతో పాటు వివిధ రకాలైన సాంప్రదాయ రుచులను అందించే ఫుడ్ స్టాల్లను ఏర్పాటు చేయడం జరిగింది. సందర్శకులు రాత్రిపూట బస చేసే సౌకర్యం కల్పిస్తూ.. వివిధ రకాల సదుపాయాలతో టెంట్ హౌస్ లను ఏర్పాటు చేయడమైనది. సందర్శకులకు ఎలాంటి కొరత లేకుండా అన్ని రకాలైన రక్షణ ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయడమైనది. సందర్శకులకు వసతిలో ఎలాంటి కొరత లేకుండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీరు, టెంపరరీ టాయిలెట్స్, పారిశుద్ధ్యం, రవాణా సదుపాయం, వెహికల్ పార్కింగ్.. ఇలా అన్ని రకాల కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా సాంస్కృతిక చారిత్రక పర్యాటక వైభవాన్ని గండికోట గ్రాండ్ కెనాన్ వైభవాన్ని ప్రపంచ స్థాయిలో ఆవిష్కరించేలా ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. మొట్టమొదటిసారి ఇలాంటి పర్యాటక శోభను గండికోటలో నిర్వహించడం జరుగుతుంది. కడప జిల్లా వాసులకు ఇది ఒక చక్కటి అవకాశంగా భావించి.. ఉత్సవాల నిర్వహించే మూడు రోజుల్లో అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సందర్శకులు విరివిగా తరలిరావాలని కోరడమైనది. ఈ ఉత్సవాలకు గండికోట పరిసర ప్రాంతాల స్థానికులు, రాష్ట్రేతర, జిల్లాయేతర పర్యాటకులు గండికోట ఉత్సవాలకు హాజరై.. మన వైఎస్ఆర్ కడప జిల్లా యంత్రాంగం తరఫున ఇస్తున్న ఆతిథ్యాన్ని స్వీకరించి విజయవంతం చేయాలని కోరుతున్నామని జిల్లా కలెక్టర్ కోరారు.

# శ్రీ సర్వలక్ష్మి నరసింహ స్వామికి కుంకుమ భరిణె అందజేత



**శిరివెళ్ల ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** సిరివెళ్ల మండల పరిధిలోని శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి వారికి సుర్వేపల్లి శివ శంకర్ విశ్రాంత తెలుగు పండిత్ గారి జ్ఞాపకార్థం కుమారుడు సుర్వేపల్లి శివ నరసింహ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు 2500 విలువగల కుంకుమభరిణెను .మనుమడు జ్ఞానేశ్వర్ గౌడ్ మరియు కుటుంబసభ్యులు ఆలయ ప్రధాన అర్చకులకు అందజేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అందులో భాగంగానే ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయం : కలెక్టర్



**పర్చూరు జనవరి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రైతుల భూ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం మీ భూమి, మీ హక్కు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు తమ భూమిపై పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందని, ఇది గ్రామీణాభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు.శనివారం పర్చూరు నియోజకవర్గం, పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మీ భూమి -- మీ హక్కు పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారమైతే జిల్లాతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారంలో జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, తహశీల్దార్లు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రెస్‌లో ముద్రించిన, నాణ్యతతో కూడిన తప్పులేని పట్టాదారు పాస్‌బుక్‌ను రైతులకు అందజేస్తున్నామని వివరించారు.పట్టాదారు పాస్‌బుక్ ప్రాధాన్యతను వివరిస్తూ, ఇది రైతుకు అత్యంత విలువైన అధికారిక పత్రం అని చెప్పారు. రాజముద్రతో, భూమికి సంబంధించిన పూర్తి వివరాలు సువర్ణాక్షరాలతో ముద్రించబడతాయని తెలిపారు. కొన్నిచోట్ల సాంకేతిక లోపాలు ఉన్న పాస్‌బుక్‌ను సరిచేసి వచ్చే నెల 9న మళ్లీ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.రైతుల భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని కలెక్టర్ గుర్తుచేశారు. గత మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో నిషేధిత భూముల సమస్యలు పరిష్కారమయ్యాయని, అందులో బాపట్ల జిల్లాలోనే 350 నిషేధిత భూముల కేసులను పరిష్కరించామని తెలిపారు. ఇటీవల ఒక రైతు నిషేధిత జాబితా నుంచి తన భూమి తొలగించాలని కోరగా, రెండు వారాల్లో సమస్య పరిష్కరించి ప్రొసీడింగ్స్ కాపీ పంపామని చెప్పారు.ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌లో అధికంగా భూ సమస్యలు వస్తున్నాయని, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని తెలిపారు. అయితే కుటుంబాల మధ్య భూ వివాదాలు రెవెన్యూ అధికారుల పరిధిలోకి రావని స్పష్టం చేశారు. 65 ఏళ్లు నిండిన రైతులు తమ భూములను పిల్లల మధ్య సమానంగా పంపిణీ చేయాలని, అలా చేస్తే భవిష్యత్తులో వివాదాలు తలెత్తవని సూచించారు.నిషేధిత భూములు, వన్-బీ, అడంగల్ వంటి సమస్యల పరిష్కారానికి రైతులు గ్రామ సచివాలయాల్లో ఈ-సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులకు ప్రజలు సహకరించినప్పుడు మాత్రమే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా, తహశీల్దార్ బ్రహ్మయ్య, గ్రామ సర్పంచ్ ఎన్. ఆనంతమ్మతో పాటు రైతులు, అధికారులు పాల్గొన్నారు.


# పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా గోకులం షెడ్ ప్రారంభం




**కూనవరం,జనవరి 10 (ప్రజాజ్యోతి) :** పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా కూనవరం గ్రామానికి చెందిన శ్యామలకు మంజూరైన గోకులం షెడ్‌ను సర్పంచ్ హేమంత్ కుమార్, వైస్ ఎంపీపీ బందారు సాంబశివరావు శుక్రవారం ప్రారంభించారు.ఈ గోకులం షెడ్‌ను ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరు చేసినట్లు ఏపీవో శ్రీకాంత్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గద్దిపాటి ప్రసాద్, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, బీజేపీ నేతలు నోముల రామారావు పాల్గొని శ్యామలను అభినందించారు. గ్రామీణ ఉపాధి, పశుపోషణకు ఈ షెడ్ ఉపయోగకరంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకం

**ట్రైనింగ్ డీఎస్పీ రాజా సింహారెడ్డి**





**ప్యాపిలి జనవరి 10 ప్రజాజ్యోతి:** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం లోని కలచట్ల, చిన్న పూద్దేళ్ల మరియు పెద్ద పుద్దేళ్ల గ్రామాలలో ట్రైనింగ్ డీఎస్పీ రాజా సింహారెడ్డి, సీఐ వెంకట రామి రెడ్డి, ఎస్సై నాగార్జున తదితర పోలీసు అధికారులు సందర్శించారు. గ్రామాలలో పరిస్థితులపై, రోడ్డు ప్రమాదాలపై స్థానికులతో చర్చించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని తెల్పగా ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. డ్రైవింగ్ చేసేవారు మొబైల్ ఫోన్లను వాడవద్దని, ఒక్క నిమిషం వాహనాన్ని పక్కకు నిలుపుకుని ఫోన్ మాట్లాడాలని సూచించారు. కుటుంబంలో పెద్దలు ఒక్క నిమిషం ఆలోచించాలని, ప్రమాద రహిత ప్రయాణం చెయ్యాలని కోరారు. వాహనదారులు మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని నెమ్మదిగా జాగ్రత్తగా గమ్యం చేరుకోవాలని సూచించారు. అతివేగము ప్రమాదకరమని, రోడ్డు భద్రత నియమ నిబంధనలు తూచా తప్పక వాహనదారులు పాటించాలని తెలిపారు.అలాగే కలచట్ల బీసీ కాలనీ లో రోడ్డు మీద నీటిని పోయారాదని విచ్చలవిడిగా నీరు పారాబోటే వారికి హెచ్చరిక చేశారు. ఒక వారం తరువాత ఇలాగే ఉంటే అటువంటి వారి పై కేసులు పెడతాం అని చెప్పడం జరిగింది.

# సి సి ఎల్ క్రికెట్ సీజన్ 2 విజేతగా కూనవరం




**చింతూరు జనవరి 10 ప్రజాజ్యోతి :** నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో సంతపాకల క్రికెట్ గ్రౌండ్ నందు చింతూరు క్రికెట్ అసోసియేషన్(సి సి ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రేట్ బాల్(మ్యాచ్ బాల్ )క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజేతగా కూనవరం నిలిచింది.ఈ క్రికెట్ టోర్నీ ని ఐపిఎల్ తరహాలో చింతూరు డివిజన్ లో మంచి ప్రతిభ కనపరుస్తున్న క్రీడాకారులను వేలం వేసి ఎంపిక చేసుకుని చింతూరు లైన్స్, ఆర్ జె స్ట్రైక్ నిమ్మల గూడెం,యటపాక వారియర్స్, అడవి వెంకన్న గూడెం యారో, వీఆర్ పురం వారియర్స్, చాలెంజర్స్ యటపాక ,ఐపిఎల్ సి సి కుమ్మూరు,కూనవరం కింగ్స్ జట్లుగా విభజించి లీగ్ పద్ధతిలో ఈ టోర్నీ నిర్వహించగా కూనవరం కింగ్స్ , ఆర్ జే స్ట్రైక్స్ నిమ్మల గూడెం జట్లు ఫైనల్ కు చేరుకోగా ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచిన కూనవరం బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ చేసిన ఆర్ జే స్ట్రైకర్ 16 ఓవర్లలో 97 పరుగులుచేసి ఆలౌట్ అవ్వడంతో 98 పరుగుల లక్ష్యచేదనతో బ్యాటింగ్ దిగిన కూనవరం జట్టు 14.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి సి సి ఎల్ టోర్నీ సీజన్ 2 విజేత గా నిలిచింది. టోర్నీ ఫైనల్ లో బౌలింగ్

# బొప్పాయి సాగులో సస్యరక్షణ చర్యలు... ఉద్యానవన అధికారి దస్తగిరి.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** బొప్పాయి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ఉద్యానవన అధికారి దస్తగిరి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బొప్పాయి5,6 నెలల వయసులో ఉంది. పూత మరియు పిందె దశలో ఉందన్నారు.భారీ వర్షలవలన అధిక తేమ, తడి నేల మరియు అనేక శిలీంధ్రాలు వేగంగా పెరగడం వల్ల వేరు కుళ్ళు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.వర్షాకాలంలో వేరు కుళ్ళు తెగ్గలుకు ప్రధాన కారణాలు వీటి నివారణకుఫైటోఫ్తోరా, పైథియం మరియు ఫ్యూసేరియం వంటి నేల ద్వారా సంక్రమించే శిలీంధ్రాల వల్ల కలుగుతుంది.నేల నీటితో నిండి ఉంటుంది మరియు సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల వేర్లు కుళ్లిపోతాయి.

**సాధారణ లక్షణాలు :**ఆకులు పసుపు రంగులోకి మారుతాయి,రాలిపోతాయి.
నల్లగా, దుర్వాసనతో కుళ్ళిన వేర్లు.
మొక్కల పెరుగుదల కుంగిపోతుంది, కొన్నిసార్లు చనిపోతాయి.

**వేర్లు తెగులును ఎలా నివారించాలి :**
నేల మరియు నీటి నిర్వహణ - నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ మార్గాలను సృష్టించండి.
వేర్లు ఉత్తేజపరిచేందుకు పోషకాలు లేదా సూక్ష్మజీవులను ఉపయోగించండి.
పై పాటుగా అమైనో , సీవెడ్, కాల్షియమ్ పిచికారీ చేయండి.
వేర్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని) అధిక వాడకాన్ని నివారించండి.
ఫంగస్‌ను నియంత్రణకు తగిన శిలీంద్రనాశకాలను ఉపయోగించండి.
పొలం నుండి వ్యాధిగ్రస్తులైన మొక్కల అవశేషాలను తొలగించండి.
అసాధారణ లక్షణాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా పర్యవేక్షంచాలని ఆయన తెలిపారు.

# డ్రైవింగ్ లో ప్రావీణ్యం తో లైసెన్సులు పొంది సమాజానికి ఉపయోగపడాలి.

సిఐ గోపాలకృష్ణ




**చింతూరు జనవరి 10 ప్రజాజ్యోతి :** డ్రైవింగ్ లో ప్రావీణ్యం సాధించి లైసెన్సులు పొంది సమాజానికి ఉపయోగపడాలని సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. చింతూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది యువకులకు సిఆర్పిఎఫ్ డి/42 కమాండెంట్ ధరం ప్రకాష్, ఇన్స్పెక్టర్ కేస్ మాథ్యూ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద నిరుద్యోగులైన గిరిజన యువకులకు డ్రైవింగ్ లో శిక్షణ ఇప్పించి వారికి ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులు శనివారం అందజేశారు . ఈ సందర్భంగా సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులను యువకులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ ఇచ్చిన ఎల్ ఎల్ ఆర్ ను సక్రమంగా వినియోగించుకొని, డ్రైవింగ్లో ప్రావీణ్యత సంపాదించాలని, లైసెన్సులు కూడా తీసుకొని, డ్రైవింగ్ చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని కోరారు. అలాగే యువత మావోయిజం పట్ల ఆకర్షితులు కావద్దని, తమను తాము బలి చేసుకోవద్దని, అలాగే గంజాయి జోలికి వెళ్లొద్దని, సులభంగా డబ్బు సంపాదించడం ఆశ చూపి కొందరు వ్యాపారస్తులు యువతను పెడదోవ పట్టిస్తున్నారని,

# సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం




**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** సిరివెళ్ల మండల పరిధి లోని కోటపాడు గ్రామంలో గల బీసీ కాలనీలో సీసీ రోడ్డుకు నంద్యాల పార్ల మెంటు స్థాయి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షరాలు శనివారం సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు.ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు వికాసిత్ భారత్ గ్యారెంటీ రోజ్ గార్ అజీవికా మిషన్ గ్రామీన్ కార్యక్రమంలో భాగంగా ఎనిమిది లక్షల రూపాయల గ్రాంట్ ఎమ్మెల్యే సహకారంతో విడుదలైనట్లు కల్లూరి శకుంతలమ్మ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. బీసీ కాలనీ ఏర్పడి చాలా సంవత్సరాలు అవుతున్నప్పటికీ సీసీ రోడ్డుకు నోచుకోకపోవడంతో కాలనీ ప్రజలు గౌరవ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 8 లక్షల గ్రాండ్ విడుదల చేయగా నేడు భూమి పూజ చేశామని మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు స్థాయి ఉపాధ్యక్షరాలు కల్లూరి శకుంతలమ్మ శేశా ఓబులరెడ్డి పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో నీటి సంఘం వైస్ చైర్మన్ బూసిరెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా బూసి రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షమ పథకాలకు ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు గ్రామ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

# మొబైల్ ఐ సి టి సి ఆరోగ్య సదస్సు



**కుందుర్పి రిపోర్టర్ హేమంత్ జనవరి 10 ( ప్రజా జ్యోతి ) :** కుందుర్పి మండలం ఎనుములదొడ్డి గ్రామం లోఆంధ్రప్రదేశ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆదేశాల మేరకు సిబ్బంది: అడిషనల్ డీఎంహెచ్వో, విజయలక్ష్మ సిపిఎం, దిశ. కౌన్సిలర్, బి నరేంద్ర . ల్యాబ్ టెక్నీషియన్, పిఎన్, రాజగోపాల్. ల్యాబ్ అసిస్టెంట్, ఎం, బాల విశ్వనాథ .గ్రామీణ ప్రాంతాల్లో కి వెళ్లి హెచ్ఐవి, సుఖ వ్యాధులు, జాండీస్, లివర్ కు సంబంధించిన నాలుగు పరీక్షలు చేసి దానికి అవసరమైన సేవలను కౌన్సిలింగ్ తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని ! దీనికి సంబంధించిన లక్షణాలు ఉన్నవారికి అవసరమైన చికిత్స గవర్నమెంట్ తరఫునుంచి పొంది ఇది తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించుకోవడం వల్ల ముందు జాగ్రత్తగా వైద్యం పొందగలరు సిబ్బందిలో కౌన్సిలర్ ఉంటారు ఇందుకు సంబం ధించిన కౌన్సిలింగ్ ఇస్తారు అందుకు సంబంధించిన ఖర్చు అంతా గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు చికిత్స పొందుటకు మొత్తం ఉచితంగా ఉంటుంది ప్రతి ఒక వ్యక్తి ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని

**కావాల్సిన తగిన జాగ్రత్తలు:** 90% సెక్స్ వల్ కాంటాక్ట్స్ కలుషితమైన ఇంజక్షన్స్ కలుషితమైన రక్తమార్పిడి హెచ్ఐవి సోకిన తల్లి నుంచి బిడ్డకి వచ్చే అవకాశాలుంటాయికావున ముందస్తు జాగ్రత్తగా ఆరు నెలలకు ఒకసారి లేదా సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని ప్రభుత్వం తరఫునుంచి ప్రతి ఒక్క ఊరు ఊరుకు ఐసీటీసీ సందర్శన ప్రభుత్వం మొబైల్ ఐ సి టి సి ని ఏర్పాటు చేయడం జరిగింది !

# అంతర్రాష్ట్ర దొంగతనాల ముఠాలో ముగ్గురు అరెస్ట్... మరో ఇద్దరు పరారీలో...

- రెండు బంగారు గొలుసులు మరియు ఇన్నోవా వాహనం స్వాదీనం
--రూరల్ సిఐ నాగభూషణ్




**జనవరి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అంతర్రాష్ట్ర బ్యాగ్ లిఫ్టింగ్ / గోల్డ్ చైన్ దొంగతనాల ముఠా అరెస్ట్ చేసి వారి నుండి రెండు బంగారు గొలుసులు మరియు ఇన్నోవా వాహనం స్వాదీనం చేసుకున్నామని రూరల్ సిఐ నాగభూషణ్ తెలిపారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు మంగళసూత్ర చైన్ దొంగతనానికి సంబంధించి నమోదు అయిన కేసును ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసును అత్యంత చాలెంజ్‌గా తీసుకొని, త్వరితగతిన ఛేదించాలని కడప జిల్లా పోలీస్ అధికారి నచ్చికేతన్ విశ్వనాథ్, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి. భావనకి ఆదేశాలు జారీ చేయగా, ఆమె ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. నాగభూషణ్ఆధ్వర్యంలో, ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు బి. అరుణ్ రెడ్డి, కె.సి. రాజు మరియు సిబ్బందిని పలు బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఉదయం యర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని నంగనూరు పల్లె క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన నాగమణి అలియాస్ నాగమ్మ, వెంకటరమణ రేఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన రాచనేని అర్జున్ లను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు ప్రొద్దుటూరులో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు చైన్, నందలూరు బస్టాండ్ వద్ద ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు చైన్ దొంగతనం చేసినట్లు స్వచ్ఛందంగా ఒప్పుకున్నారని రూరల్ సిఐ నాగభూషణ్ వివరించారు. నాగమ్మ బ్యాగ్ లిఫ్టింగ్ / మహిళల మెడలోని చైన్ కటింగ్‌లో నిపుణురాలని, ఇప్పటివరకు ఆమె పై తమిళనాడులో పలు దొంగతనాల కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వెంకటరమణ రేఖపై బత్తలపల్లి పోలీసు స్టేషనులో ఒక దొంగతనం కేసు పెండింగ్ లో ఉన్నదని, రాచనేని అర్జున్ నేరానికి ఉపయోగించిన ఇన్నోవా వాహనం డ్రైవర్ అని, ఇతనిపై బెంగళూరు సిటీ లోని అట్టిబెల్లె పోలీస్ స్టేషన్ ఒక కేసు పెండింగ్ లో ఉన్నదని తెలిపారు. మరో ఇరువురు ముద్దాయిలు పరారీలో వున్నారన్నారు. వీరి నుండి రెండు బంగారు చైన్లు (సుమారు 53 గ్రాములు), చైన్ కటింగ్‌కు ఉపయోగించిన స్టీల్ కత్తెర, ఏపీ 39 ఏక్యూ 6966 నెంబర్ గల, ఏపి ఇన్నోవా కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా స్వాధీనం చేసిన బంగారు చైన్లు సంబంధిత కేసులకు చెందిన దొంగసొత్తుగా గుర్తించబడ్డాయని వివరించారు.


**అధికారులు మరియు సిబ్బందికి ప్రశంస :** రద్దీగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని మహిళలపై జరుగుతున్న దొంగతనాల కేసులను జిల్లా పోలీస్ శాఖ అత్యంత సీరియస్‌గా తీసుకుంటోంది. ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఈ కేసును ఛేదించిన ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. నాగభూషణ్, యస్.ఐ లు బి. అరుణ్ రెడ్డి, కే.సి.రాజు మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవ దాసు, కానిస్టేబుల్స్ రఘు రామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, సునీల్, చిన్న నాగన్న లను జిల్లా ఎస్పీ, ప్రొద్దటూరు డిఎస్పీ అభినందించారు.

# మొదటి ప్రపంచ హిందీ సదస్సు కు గుర్తుగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం



**జనవరి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మొదటి ప్రపంచ హిందీ సదస్సు కు గుర్తుగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం నిర్వహిస్తారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక శ్రీరాముల పేట ఉపాధ్యాయ సేవా కేంద్రంలో అంతర్జాతీయ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 వ సంవత్సరం జనవరి 10వ తేదీన మహారాష్ట్రలోని నాగపూర్ లో మొదటి ప్రపంచ హిందీ సదస్సు జరిగిందని, ఈ సదస్సుకు గుర్తుగా జనవరి 10వ తేదీ ని అంతర్జాతీయ హిందీ దినోత్సవం గా నిర్ణయించారని వివరించారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఈ దినోత్సవాన్ని 2006 నుండి జరుపుతుందని, హిందీ భాష ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో ఒకటన్నారు. భారతదేశంతో పాటు నేపాల్ , ఫిజీ , మారిషష్ , సురినామ్ , ట్రినిడాడ్ అండ్ టొబాగో వంటి దేశాలలో హిందీ భాష కు విశేష ఆదరణ ఉందని తెలిపారు. భారతీయ సంస్కృతి సాహిత్యం సినిమాలు సంగీతం ద్వారా హిందీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి. డి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ హిందీ దినోత్సవం హిందీ భాషను కేవలం భారతదేశానికి పరిమితం కాకుండా, ప్రపంచ భాషగా నిలబెట్టే నిలబెట్టే ప్రయత్నం ప్రతీక అని వివరించారు. అంతర్జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు హిందీలో కవితా పఠనం, సాహిత్య చర్చలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారని హిందీ ఉపాధ్యాయులు వారాధి మధు అన్నారు.

# ప్రకృతి వ్యవసాయదారుడికి ఘన సన్మానం




**కుందుర్పి రిపోర్టర్ హేమంత్ జనవరి 10 (ప్రజా జ్యోతి) :** కుందుర్పి మండలం అపిలేపల్ల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి వ్యవసాయదారుడు రసాయనిక రహిత వ్యవసాయదారుడు అతావుల్లా అదే గ్రామానికి చెందిన చిరంజీవి గార్లకు పోలీస్ కు కాంప్లెక్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎకాలజీ డైరెక్టర్ వై వి మల్లారెడ్డి చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించడానికి కృషి చేస్తున్నందుకు గాను రసాయన ఎరువులు వాడి భూములు గొల్లభారుతున్న కారణంగా ఇకనుంచి అయినా రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి జీవామృతాలు సేంద్రీయ వ్యవసాయం సుస్థిర సురక్షతం సేంద్రీయ వ్యవసాయం అనగానే వ్యవసాయ శాస్త్రవేత్తల్లో అధికారుల్లో ముఖ్యంగా రైతుల్లో కొన్ని అపోహలు ఉన్నాయిసేంద్రియ వ్యవసాయానికి పశుసంపద కావాలనిటన్నుల కొద్ది పశువుల ఎరువులు వర్మి కంపోస్టులు వేయాలనివేల రూపాయలు ఖర్చుపెట్టి బస్తాల కొద్దీ రసాయనాలు వేస్తేనే దిగుబడి రావటం. లేదామరి ఇవి లేకుండా సేంద్రియ పద్ధతుల్లో దిగుబడి సాధ్యమా అని ఇలా అన్ని అపోహలే... సేంద్రియ వ్యవసాయం వల్ల మొదటి రెండు సంవత్సరాలకు కొంత దిగుబడి తగ్గే అవకాశమున్న, పెట్టుబడులు తగ్గటంతో ఆ నష్టం పుడుతుంది.. పైగా సేంద్రియ ఉత్పత్తులకు ఎక్కువ ధర పలకడం వల్ల, మొదటి రెండు సంవత్సరాల్లో కూడా లాభమే.. ఇది సాధ్యమే. ఆ పై భూమి ఆరోగ్యం, భూ సంపద అంటే సూక్ష్మజీవుల వృద్ధి, పంట దిగుబడి పెరిగి రైతు ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి మెరుగుపడి వినియోగదారుల ఆరోగ్యం సురక్షంపబడుతుంది... ప్రకృతి వ్యవసాయం చేద్దాం...దేశాన్ని కాపాడుదాం...

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది

### గార్లపాటి మద్దులేటీ స్వామి

### కూలీల నోటి కాడ కూడు తీసే నల్ల చట్టం వస్తుంది తస్మాత్ జాగ్రత్త

**డోన్ ప్రజాజ్యోతి :** పేదోడి కడుపు మీద మోడీ ప్రభుత్వం దెబ్బ కొట్టి కరువు పని లేకుండా అనగా ఉపాధి హామీ పథకం లేకుండా చేయడానికి కుట్రలు జరుగుతుందని నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి అన్నారు.నంద్యాల పార్లమెంట్ డోన్ నియోజకవర్గం లో పార్టీ కార్యాలయములో పత్రిక సమావేశములో మద్దిలేటి మాట్లాడుతూ.ఇటీవల వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) (వి బి -జి రాం జి) యాక్ట్ అనే నూతన పథకం పేదలకు పని హక్కును కాల రాసే విదంగా ఉందని, ఇన్నాళ్లు పేదోడి కడుపు నింపిన మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్( ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)ను కనుమరుగు చేసే పన్నాగాలు కేంద్రములో బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నాగాం చేస్తుందని వారు మండి పడ్డారు.నూతనపథకం ప్రకారంఉపాధి .హామీకరువు పనులుచూపించండి అని పేదలు అడిగే హక్కు కోల్పోతామని,ఎప్పుడు, ఎక్కడ పనులు చేయాలో ఢిల్లీ లో ఉన్న పెద్దలు చెప్పిన కాంట్రాక్టర్ ల చేతిలో ఉంటుంది,మన చేతుల్లో ఉండదని,ఇన్నాళ్లు కరువు పనికి ప్రతి 100లో 90 రూపాయలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం, ఇక మీదట 60 రూపాయలే ఇస్తాము, మిగతాది మీ రాష్ట్రల వాళ్ళే భరించాలని ముఖం మీద చెప్పడం దీని ద్వారా మన మీదే ఆ భారం ఉంటుంది. అప్పుల్లో ఉన్న రాష్ట్రాలు, అస్సలు బడ్జెట్ లేని రాష్ట్రాల్లో ఇక కరువు పనులు జరిగే అవకాశం ఉండదు. కరువు పనుల్లో ఏమి పనులు చేయాలో మనం స్థానిక గ్రామ సభలు మరియు పంచాయతీలలో తీర్మానం చేసేవాళ్ళం.



ఇప్పుడు సెంట్రల్ ప్లానింగ్ మరియు కాంట్రాక్టర్లకు అధికారం ఇస్తారనివ్యవసాయ సీజన్లలో 60-రోజుల బ్లాక్‌ఔట్ పీరియడ్ తెచ్చారు. అంటే పని సీజన్ లో 2 నెలలు కరువు పనులు ఉండవుఅనిఅంటున్నారు.అంటే వ్యవసాయ కూలీల రేట్లు పెంచ వద్దని అడగవద్దని చెప్పకనే చెబుతున్నారు.అంతే కాకుండా ఈ పథకములో పని చేసే ఉద్యోగుల పరిస్థితి అగమ్య గొచరం అని, వీరికి ఎటువంటి ఉద్యోగ భద్రత లేదని, ఇంతవరకు దాదాపుగా 6నెలల జీతాలు చెల్లించలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వారు అన్నారు.కొత్త స్కీం లు తెండి కానీ అది ఆదుకొనే విధంగా ఉండాలి కానీ అవమానించే విధంగా, హక్కులను కాలరాసే విధంగా ఉండకూడదు.కూలీల నోటి కాడ కూడు తీసే నల్ల చట్టం వస్తుంది. తస్మాత్ జాగ్రత్త. భారతదేశంలోని అన్ని రంగాలలో గల మేధావులు పేదవాడి నోటికాడ అన్నం ముద్దను లాగే ఈ ప్రయత్నాన్ని ఖండించాలని, వి బి -జి రాం జి పథకాన్ని వెనుకకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నంద్యాల డిసిసి ఉపాధ్యక్షులు యు. జనార్దన్, డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, డిసిసి కార్యదర్శి ఆర్.గోపినాథ రావ్,మధు సూదన్ రెడ్డి,డోన్ మండల అధ్యక్షులు పఠాన్ హుస్సేన్, నాయకులు నాగన్న, గిడ్డయ్య, మహిళా నాయకురాలు లక్ష్మ దేవి,నాగమద్ది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా శక్తి యాప్ భరోసా మత్తు పదార్థాలపై బాపట్ల పోలీసుల చైతన్యం

### ఎస్పీ పి. ఉమామహేశ్వర్ ఆదేశాలతో పల్లెల్లో శక్తి హెడ్ క్వార్టర్ బృందం విస్తృత కార్యక్రమాలు

**బాపట్ల జనవరి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహిళల భద్రతకు భరోసా కల్పించడం, యువతను మత్తు పదార్థాల ముప్పు నుంచి దూరం చేయడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీసు శాఖ మరింత చురుగ్గా ముందుకు సాగుతోంది. జిల్లా ఎస్పీ పి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శక్తి హెడ్ క్వార్టర్ ఎస్సై అనిత బృందం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.ఈ కార్యక్రమాల్లో భాగంగా పల్లెల్లో గ్రామాల్లో మహిళలు, యువత, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన పోలీసులు శక్తి యాప్ ఉపయోగ కారితాను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీసుల సహాయం పొందే విధానం, లొకేషన్ ట్రాకింగ్, తక్షణ స్పందన వంటి అంశాలను ఉదాహరణలతో వివరిం చారు. మహిళలు ప్రతిఒక్కరూ తమ మొబైల్‌లో శక్తి యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు.అదే విధంగా డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుం బాలు, సమాజం ఎలా నాశనం అవుతుందో స్పష్టంగా తెలియజేశారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస అయితే ఎదురయ్యే ఆరోగ్య, చట్టపరమైన సమస్యలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాలకు మంచి స్పందన చూపగా, మహిళలు శక్తి యాప్‌పై ఆసక్తి కనబరిచారు. పోలీసు శాఖ ప్రజలతో నేరుగా మమేకమై భద్రత, చట్టపాలనపై అవగాహన కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజం సాధ్యమవుతుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు వేణు, ముని బాబు, స్వప్న, జానకి, తదితరులు పాల్గొన్నారు





## అహోబిలంలో మొక్కల పంపిణీ కార్యక్రమం




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** ఆళ్లగడ్డ మండలంలోని దిగువ అహోబిలం ఆలయ ప్రాంగణంలో శనివారం వృక్ష యజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్య ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మనరసింహస్వామి దర్శ నార్థం విచ్చేసిన ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేం ద్రారెడ్డి కూడా మొక్కల పంపిణీ కార్యక్రమంలో దేవస్థానం అధికారులతో కలిసి పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న వృక్షయజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్యను మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అభినందించారు. అహోబిలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ప్రాంగణంలో కూడా వృక్షయజ్ఞం ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వీఎల్ఎన్ రామానుజన్, వృక్షయజ్ఞం సభ్యులు లక్ష్మ రమాదేవి జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** ఆళ్లగడ్డ మండలం అహోబిలం క్షత్రాన్ని శనివారం ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దర్శించుకుని శ్రీ లక్ష్మనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం సి ఏ ఓ వీఎల్ఎన్ రామానుజన్, ప్రధాన అర్చకులు కీడాంబి వేణు గోపాల్ స్వామి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన గోత్రనామాలతో అర్చకులు శ్రీ ప్రహ్లాద వరదస్వామి వారికి అష్టోత్తర శతనామ పూజలు, శ్రీ అమృతవల్లి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు రంగమంటపంలో గంగులకు వేద ఆశీర్వచనం పలికి శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.

## ఉప్పలపాడు హైవే వద్ద వైసీపీ నాయకులను అడ్డుకున్న పోలీసులు..



**అనంతసాగరం జనవరి 10,ప్రజా జ్యోతి :** సోమశిల జలాశయం సందర్శనకు శనివారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వస్తారని ప్రకటించడంతో స్వాగతం పలికెందుకు వెళ్తున్న వైసీపీ నాయకులను ఉప్పలపాడు హైవే వద్ద పోలీసులు అడ్డుకొని వెనుకకు పంపించేశారు.ఈ సందర్భంగా కాకాణిని నెల్లూరులో ఆయన నివాసం వద్ద పోలీసులు సోమశిల పర్యటనకు రాకుండా హౌస్ అరెస్ట్ చేయడంతో ఉప్పలపాడు హైవే వద్ద వైసీపీ నాయకులు రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు..

## అహోబిలంలో పానకం సేవ పేరిట డబ్బు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్లు




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** ప్రముఖ పుణ్య క్షత్రమైన అహోబిలంలో ఆజ్మాన్ డాట్. కామ్ అనే ఫేక్ వెబ్ సైట్ ను సైబర్ నెరగాళ్లు సృష్టించి భక్తులకు పానకం సేవ పేరిట రూ. 151/- పేరిట వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అహోబిలం దేవస్థానం ముఖ్య పరిపాలన అధికారి వి ఎల్ ఎల్ రామానుజన్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సైబర్ నెరగాళ్ల ఉచ్చులో భక్తులు పడరాదని సూచించారు. దీనిపై ఇప్పటికే తాము పోలీస్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణ అనే భక్తుడు మోసం డబ్బు చెల్లించి మోసపోయినట్లు గ్రహించి తమ దృష్టికి తీసుకొని రాగా పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఫేక్ వెబ్సైట్లతో దేవస్థానానికి ఎలాంటి సంబంధం లేదని ముఖ్య పరిపాలన అధికారి రామానుజన్ వివరించారు.

## మినీ గోకులంతో రైతుకు లాభదాయకం



**- చాగలమర్రి జనవరి 10(ప్రజా జ్యోతి) :** మినీ గోకులం షెడ్ నిర్మాణం వల్ల పాడి రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష,రాష్ట్ర మాంసమాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ముల్లా అజీం లు పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని పాత గోపల్లె రస్తాలో పాడి రైతు రఫి నెర్మించుకున్న మినీ గోకులం షెడ్‌ను వారు శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్నిరకాలుగా అండగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మౌలాలి, జెట్టి నాగరాజు,నాగూర్,టైలర్ ఖాదర్,మహమ్మద్‌గౌస్,రాజేష్, బారిక్‌చామల్,అమీర్,మాభాష,మహబూబ్‌షరీఫ్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జిల్లా సాధన ఏడవ రోజుకు చేరిన దీక్షలు

### రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు

### ప్రభుత్వం స్పందించకపోతే జేఏసీ ఆధ్వర్యంలోభవిష్యత్ కార్యాచరణ



**ఎమ్మిగనూరు జనవరి 10(ప్రజా జ్యోతి):** నియోజకవర్గం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మిగనూరు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఏడవ రోజు నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రోజు రోజుకి సంపూర్ణంగా ప్రజా మద్దతు పెరుగుతుంది. ఈరోజు ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంపూర్ణ మద్దతును తెలియజేసి దీక్షకు సంఘీభావం తెలపడం జరిగింది. స్థానిక ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో టైర్లకు నిప్పు పెట్టి నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎమ్మిగనూరు జిల్లా ని ప్రకటించాలని జేఏసీ తరపున డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యక్రమం ప్రకటించి ప్రభుత్వంపై నిరసన ఆందోళన లు భారీ ఎత్తున చేపడుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సంపూర్ణంగా ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీకి మద్దతు తెలిపి స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొనాలని జేఏసీ నాయకులు తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఇక రోడ్లపై ప్రజాప్రతినిధులను తిరగనివ్వమని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య, చిన్ని ప్రసాద్, చార్లెస్ కృపాకర్, బతుకమ్మ, గోవిందమ్మ, మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దొర్వి లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి బీరువా విరాళం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 10 :** రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన దొర్వి లక్ష్మనరసింహస్వామి ఆలయానికి దాతలు బీరువా విరాళంగా అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు గాంధీ బండల శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన దూదేకుల సెమినా దస్తగిరి దంపతులు డబల్ బీరువా ను దేవస్థానం సేవకై విరాళంగా అందజేశారన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీశ్రీశ్రీ ప్రసన్న పార్వతీ భోగేశ్వర స్వామి మరియు లక్ష్మ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు మాలాధారణ భక్తులకు. అన్నదానం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి పట్టణం పామిడి లో భోగేశ్వర స్వామి టెంపుల్ లో శివ స్వాములకు రోజుకు 300 మాలాధార భక్తులకి పైగా అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది మండల దీక్ష. వరకు అనగా శివరాత్రి వరకు అన్నదాన కార్యక్రమం జరుగు తు న్నది. కోరిన కోరికలు తీర్చే భోగేశ్వర స్వామి. ఎంతో ప్రసిద్ధిగాంచిన క్షత్రంగా. అందరు శివస్వాములు పిలువబడినది. ఆ స్వామి టెంపుల్ లో వినాయకుడు. నవగ్రహాలు. పార్వతి అమ్మవారు. సాక్షత్తు . లక్ష్మ చెన్నకేశవ స్వామి. ఆంజనేయ స్వామి వారు. కొలువై ఉన్న పుణ్యక్షత్రం.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి జనవరి 10 (ప్రజా జ్యోతి) :** శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు.. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ,నాకు ఇచ్చిన పదవి గ్రంథలయ చైర్మన్ పదవి ఆశించడం లేదు ఈ పదవి జిల్లా వరకే సంబంధించినది,అని తుగ్గలి నాగేంద్ర నారా చంద్రబాబునాయుడు గారితో మాట్లాడడం జరిగినది. దానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తుగ్గలినాగేంద్ర.ఇది నీ ప్రోటోకాల్ ప్రకారం ఉంటుంది.. భవిష్యత్తులో నీకి మంచి పదవి వస్తుంది అని ధైర్యం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తుగ్గలి నాగేంద్ర గారితో సంభాషించడం జరిగినది, మరియు తుగ్గలి మండల అభివృద్ధి గురించి తుగ్గలి నాగేంద్ర, పలు అంశాలు తెలియజేశారు, దానికి సానుకూలంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు, అని తుగ్గలి నాగేంద్ర అన్నారు.

## కొవ్వూరు జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ గా టీవీ రామారావు ను పునర్నియమించిన జనసేన అధిష్ఠానం



**తాళ్లపూడి, జవనరి 10, ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు జనసేన పార్టీ ఇంచార్జ్ గా టీవీరామారావును పునర్నియమిస్తూ శనివారం పార్టీ ఒక ప్రకటనను విడుదల చేసింది. గతకొద్దినెలలక్రితంనియోజకవర్గంలో సొసైటీల అధ్యక్షుల నియామకంలో జనసేన పార్టీకి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన జనసేన పార్టీ లైన్ ను అతిక్రమించారనే కారణంతో పార్టీ కార్యకలాపాలకు దూరంగా పెట్టింది. దీనిపై జనసేన కార్యకర్తల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మారెడ్డి శివశంకర్ ను పార్టీ కొవ్వూరు వెళ్లి క్షత్రస్థాయి నివేదికను సమర్పించాలన్నారు. కొవ్వూరు వచ్చిన శివశంకర్ నాయకులను కార్యకర్తలను అభిప్రాయాలను సేకరించి పార్టీకి నివేదికను సమర్పించారు . నివేదికను పరిశీలించిన అనంతరం పవన్ కళ్యాణ్ టీవీ ఆర్ ను జనసేన పార్టీ ఇన్చార్జిగా పునర్నియమించారు.దీంతో నియోజకవర్గం లోరామారావు అనుచరులు, జనసైనికులు హర్షం వ్యక్తం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు

## అదుపుతప్పి బిటిపి కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్.

అక్కడికక్కడే తొమ్మిదవ తరగతి విద్యార్థి మృతి.
విద్యార్థి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన కుటుంబీకులు.



**కళ్యాణదుర్గం (బ్రహ్మసముద్రం మండలం), : జనవరి 10,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** బ్రహ్మసముద్రం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ సమీపంలో చెక్ పోస్ట్ వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బిటిపి కుడి కాలువలోకి దూసుకెళ్ళడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాల మేరకు బ్రహ్మసముద్రం మండలం కపటలింగనపల్లి గ్రామానికి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి నితిన్,శనివారం రోజున పోలేపల్లి చెక్ పోస్ట్ వద్ద ట్రాక్టర్ డ్రైవ్ చేస్తూ అదుపుతప్పి కాలువలో పడిపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.నితిన్ రాయదుర్గం పిఎస్అర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్నాడు.నితిన్ మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# జమ్మలబండలో దానిమ్మ పంటలో పీఎండీఎస్ విత్తనాల ప్రయోగం

గోవిందప్ప పొలంలో పీఎండీఎస్ విత్తనాల నాటకం

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 10: నియోజకవర్గ ఇన్చార్జ్ గుడిబండ:**మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీలో వ్యవసాయ రంగంలో ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. యూనిట్‌కు చెందిన రైతు గోవిందప్ప పొలంలో దానిమ్మ పంటలో పీఎండీఎస్ విత్తనాలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి దోహదపడే దిశగా చేపట్టబడినది.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల సాంకేతిక నిపుణులు రమేష్ , వ్యవసాయ మిత్రులు, టీఐఎ ఆర్‌పీ ప్రతినిధులు, ఎల్‌త్రి, ఎంఎంఎల్‌ఎఫ్ సభ్యులు, లీడ్ రైతులు మరియు పలువురు స్థానిక రైతులు ఈ కార్యక్రమానికి హాజరై, విత్తనాల నాటకాన్ని ప్రత్యక్షంగా వీక్షంచారు. పీఎండీఎస్ విత్తనాల ప్రయోగం ద్వారా దానిమ్మ పంట దిగుబడిలో మెరుగుదల సాధించవచ్చని అధికారులు తెలిపారు. ఈ విత్తనాలు తక్కువ కాలంలో మొలకెత్తే లక్షణంతో పాటు, వ్యాధినిరోధక శక్తిని కలిగి ఉండటంతో రైతులకు లాభదాయకంగా ఉంటాయని వారు వివరించారు.రైతులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా గమనించడంతో పాటు, తమ పొలాల్లో కూడా ఇలాంటి ప్రయోగాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు విత్తనాల నాటకం, సాగు విధానాలు, నీటి నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ రంగంలో నూతన మార్గాలను అన్వేషించేందుకు ఒక మంచి ఉదాహరణగా నిలిచింది.







# గత కోడిపందాల బరులలో జోరుగా మద్యం అమ్మకాలు










.బరులకు మేము సిద్ధం అంటున్న వైసీపీ
.పందాలకు కోళ్లు రెడీ
.కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు
ఎస్ఐ టి. రామకృష్ణ హెచ్చరిక.

**తాళ్లపూడి, జనవరి 10, ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగువారి సంప్రదాయ పండుగ సంక్రాంతి, గ్రామాలలో పుట్టి పెరిగి ఎక్కడెక్కడో స్థిరపడిన వారు సంక్రాంతికి మాత్రం సొంత ఊరికొచ్చి ఇంటిల్లపాదీ ఇంటి వద్ద పిండివంటలు వండుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా ఈ పండుగ జరుపుకుంటారు. ఇప్పటికే గ్రామాలలో సంక్రాంతి పండుగకు ముందస్తు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఒకపక్క పందెం రాయుళ్ల కోడి పందేలకు కోళ్లను రెడీ చేసేస్తున్నారు. ప్రత్యేక ట్రైనర్లతో కోళ్లకు శిక్షణ ఇస్తున్నారు. కోడి పందేల బరుల నిర్వాహకులు, పందెం రాయుళ్లు ఇప్పటికే బేరసారాలు మొదలెట్టేసారట. సంక్రాంతి సాంప్రదాయ ముసుగులో పుంజులకు కత్తి కట్టి కోడి పందేలు, గుండాట, జూద క్రీడలు నిర్వహించడం, గతేడాది కొన్ని బరులలో అయితే మద్యం అమ్మకాలు జరిగాయి. తాళ్లపూడి మండల వ్యాప్తంగా సుమారు 7 లేక 8 వరకూ బరుల్లో కోడి పందేలు నిర్వహిస్తుంటారు. మండలంలోని కోడి పందేల మాటున గుండాట, పేకాట, బరులలో మద్యం అమ్మకాలు అన్నీ కలుపుకుని సుమారు కోటి రూపాయల నుండి మూడు కోట్ల వరకు జూద క్రీడల మాటున చేతులు మారతాయని అంచనా సంక్రాంతి సమయంలో కోడి పందేలు తిలకించేందుకు సినీ, రాజకీయ, మరియు వ్యాపార వేత్తలు దూర ప్రాంతాల నుండి తరలివస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే పుంజుల పెంపకంలో పందెం రాయుళ్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పుంజులను సంరక్షంచే (పని వారికి) నెలకు రూ.15 నుంచి రూ.25 వేల వరకూ జీతాలు ఇచ్చి మరీ పుంజులను పెంచుతుంటారు. అంతే కాకుండా ప్రత్యేక మేత, మందులతో ఒక్కో పుంజుకు రూ. 30 వేల నుంచి రూ.50 వేల వరకూ ఖర్చువుతోందంట వీటి జాతి, రంగు, రకం బట్టి రూ.50 వేల నుంచి లక్షల్లో పలుకుతాయని చెబుతున్నారు. మామూలుగా ఇళ్ల వద్ద పెంచే పుంజులు రూ. 10 వేల నుంచి రూ. 25 వేల వరకూ అమ్ముతుంటారు. పండుగ మూడు రోజులు వందల సంఖ్యలో పుంజులు అమ్మకాలు జరుగుతాయి అనడానికి ఏమాత్రం సందేహం లేదు. వీటి ద్వారా రూ. లక్షల్లో వ్యాపారం సాగుతుందని అంచనా ఇకపోతే మండలంలో పెద్దేవం, రావూరుపాడు, వేగేశ్వరపురం, తాళ్లపూడి, గజ్జరం తదితర ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం కోడిపందాలు నిర్వహిస్తూ ఉంటారు. ఇదిలా ఉంటే ఇప్పటికే బరులు ఏర్పాటుపై బేరసారాలు జరుగుతున్నాయని సమాచారం. గ్రామాల్లో పోటాపోటీగా బరులు ఏర్పాటు చేసేందుకు కూటమి నేతలు సిద్ధమవుతుంటే మేమేమీ తక్కువ కాదు అని వైసిపి నేతలు కూడా బరులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఈ మూడు రోజులు సందడి వాతావరణంలో పందెం రాయుళ్లు హవా కొనసాగిస్తూ ఉంటారు. సంక్రాంతి పండుగ సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని కోడి పందాలు, గుండాట, పేకాట నిర్వహించకూడదని తాళ్లపూడి ఎస్సై టీ. రామకృష్ణ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ నిఘా పెంచారు

# సంక్రాంతి సంబరాలతో కళకళలాడిన గవరవరం

విద్యార్థుల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందడి
జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రమ కిషోర్
కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్
రాష్ట్ర బీజేపీ నాయకులు నిర్మలా కిషోర్
బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**జనవరి..10 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలం, గవరవరం గ్రామంలోని శ్రీ వెంకటపతి రాజు సాయి రాకేష్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**కార్యక్రమ విశేషాలు :**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యా సంస్థల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో సుందరంగా తీర్చిదిద్దారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్రాంతి సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్యాలు, పాటలు, మరియు ముగ్గుల పోటీలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యార్థుల ప్రతిభ ను చూసి ముగ్ధులైన ఎమ్మెల్యే బాలరాజు వారిని ప్రత్యేకంగా అభినందించి, ప్రోత్సహించారు. అనంతరం విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు మరియు గ్రామ పెద్దలు కలిసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.."గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం వల్లే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుంది. కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో నైతిక విలువలు, సంప్రదాయాలు పెంపొందించడంలో ఇటువంటి విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, భవిష్యత్‌లో విద్యా రంగానికి మరింత సహకారం అందిస్తాం." అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజురాష్ట్ర బీజేపీ నాయకులు నిర్మలా కిషోర్జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రమ కిషోంవంక కాంచనమాలకొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్‌కోన కుమార్ మన్నిడి సాయిబాబా అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, విద్యా సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సామాజిక న్యాయానికి నిదర్శనం అంబేద్కర్

- ఆయన ఆశయ సాధనను ఆచరణలో పెట్టడమే అతనికి నిజమైన నివాళి
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి,విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కిల్లి వెంకట గోపాల సత్యన్నారాయణ



**సరుబుజ్జిలి , ప్రజా జ్యోతి న్యూస్:** సామాజిక న్యాయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నిదర్శనమని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి,విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కిల్లి వెంకట గోపాల సత్యన్నారాయణ అన్నారు. సరుబుజ్జిలి మండలం పకీర్ సాహెబ్ పేట గ్రామంలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో దేశానికి సమానత్వం , స్వేచ , న్యాయం అనే పునాదులు వేశారన్నారు. బడుగు ,బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ చిరస్మరణీయమని తెలిపారు. అతని ఆశయాలను ఆచరణలోకి తీసుకుని రావడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన పర్వ్‌లో ఘనంగా పాల్గొన్న ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్

**బాపట్ల జనవరి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు సూచనలతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సోమనాథ్ స్వాభిమాన పర్వ్ (సోమనాథ్ ఆత్మగౌరవ ఉత్సవాలు) కార్యక్రమాన్ని బాపట్ల పట్టణంలోని ఎస్ ఎన్ పి అగ్రహారం శ్రీ గంగా పర్వత వర్ధిని సోమేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన 1026వ సంవత్సరంలో సోమనాథ్ ఆలయంపై జరిగిన దాడులు, ఆ తరువాత చోటు చేసుకున్న చారిత్రక పరిణామాలు, అలాగే 1951లో స్వతంత్ర భారతదేశంలో అప్పటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం జరిగిన సందర్భాలు తదితర అంశాలను విశదీకరించారు.సోమనాథ్ ఆలయం భారతీయ సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమానికి ముందుగా భాజపా కార్యకర్తలు శివాలయానికి చేరుకుని 'ఓంకార నాదం' పలుకుతూ, శంఖ నాదాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కా ర్య క్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బ్రహ్మాండం బాలనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్రా వెంకట రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి టి. శ్రీనివాస



రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి (ఓబీసీ మోర్చా) కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు,వై. లక్ష్మనారాయణ, నక్కా పేరిరెడ్డి, మెహన్ గౌడ్, బాబూనాగేంద్ర మహేష్, బి.వి.వి. సత్యనారాయణ, శ్రీనివాసరావు, నామన శివాజీ కుమార్, భార్గవ రెడ్డి, పి. శ్రీనివాస రాజు, ఎం. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దుత్తలూరు సిద్దార్థ స్కూల్ నుండి హనుమాన్ సెంటర్ వరకు హిందూ ధార్మిక సమ్మేళన ర్యాలీ

**దుత్తలూరు జనవరి 10(ప్రజాజ్యోతి) ప్రతినిధి డి. ప్రసాద్ :** ఘనంగా జరిగిన హిందూ సమ్మేళనం దుత్తలూరు సిద్ధార్థ స్కూల్లో ఈరోజు హిందూ సమ్మేళనం జరిగింది ఈ సమ్మేళనం లో ఆత్మానంద స్వామీజీ మాట్లాడుతూ కలియుగంలో హిందూ సమాజ సంఘటితమే శ్రీరామరక్ష ధర్మ రక్షణకై ఆర్ఎస్ఎస్ ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు సనాతన ధర్మం కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువుది గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అని గట్టిగా నినదించిన దుత్తలూరు హిందూ సమాజం ప్రస్తుత సమాజంలో అనైక్యత కొరవడినందున అందరం సంఘటితంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత కళాశాల విద్యార్థి ప్రముఖ్ వేములపాటి రవి అన్నారు కావలి సహజ వీర కృష్ణ మాట్లాడుతూ ప్రతి తల్లి తన పిల్లలను రామాయణం మహాభారతం చిన్నతనం నుంచే కథలుగా వినిపించి సనాతన ధర్మం భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నేరిపో యాలన్నారు ఉదయ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం హిందూ ధర్మం ప్రచారంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు మ హిళా వక్త కృష్ణవేణి మాట్లాడుతూ స్త్రీ అబల కాదు సబల అని నిరూపించారు పురాతన సం ప్రదాయంలో స్త్రీకి పెద్దపీట వేశారన్నారు భూదేవి ఓర్పు సీతా దేవి అంటే శక్తి అని అన్నారు పంచ పరివర్తన ద్వారా సమాజంలో మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని కండ కార్యవాహ కందల మధు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విహెచ్పి బజరంగ్దళ్ భాజపా నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు



# ఛాంపియన్ ఫార్మర్స్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**కోవూరు, జనవరి 10 ప్రజా జ్యోతి :** ఛాంపియన్ ఫార్మర్స్‌ను ఆదర్శంగా తీసుకొని వ్యవసాయ రంగంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని రైతులు మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రైతులకు సూచించారు. కోవూరులో ఛాంపియన్ ఫార్మర్ పునూరు శ్రీనివాసులు సాగు చేస్తున్న వరి పొలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతు తన పొలంలో వినియోగిస్తున్న సోలార్ లైట్ ట్రాప్స్, ఫెరోమోన్ ట్రాపుల ఉపయోగాల గురించి కలెక్టర్‌కు వివరించారు.ట్రాప్స్ ద్వారా పొలంలో ఏ రకమైన పురుగులు పంటను ఆశిస్తున్నాయో ముందుగానే గుర్తించవచ్చని, రెక్కల పురుగులు తక్కువగా పడితే పురుగుమందుల పిచికారీని వాయిదా వేసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ ఎక్కువ సంఖ్యలో పురుగులు పడినప్పుడు వాటి గుడ్లను నాశనం చేసే ట్రైకోగ్రామా కార్డులను పొలంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి నియంత్రించవచ్చని వివరించారు.ఈ ట్రాప్స్‌ను ఆత్మ పథకం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో గుర్తించిన 10 మంది ఛాంపియన్ ఫార్మర్స్‌కు అందజేశారని తెలిపారు. ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామంలోని ప్రతి రైతుకు చేరువ చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే ఇన్పుట్స్‌ను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్నామని తెలిపారు. సాగు ఖర్చు తగ్గించేందుకు అన్ని గ్రామాల్లో ఛాంపియన్ ఫార్మర్స్‌ను ఎంపిక చేస్తున్నామని, రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఛాంపియన్ ఫార్మర్స్ తమ గ్రామాల్లోని ఇతర రైతులకు మార్గదర్శకులుగా నిలిచి నూతన వ్యవసాయ పద్ధతులను వేగంగా విస్తరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కోవూరు గ్రామ రైతులు మార్చి మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరగా, తప్పనిసరిగా కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. అనిత, వీఏ ఏలు రామలక్ష్మ, మెహరున్నిసా,కీర్తన,గ్రామ రైతులు మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండు గంజాయి కేసుల్లో 11 మంది అరెస్ట్

## 4.4 కేజీల గంజాయి స్వాధీనం : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**గుంటూరు జనవరి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుంటూరు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టే దిశగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా రెండు వేర్వేరు కేసుల్లో 11 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మొత్తం 4.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ తెలిపారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పాత నేరస్తులు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గంజాయి కార్యకలాపాల్లో పాల్గొనే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.మొదటి కేసులో, నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 6 మంది నిందితులను అరెస్ట్ చేసి, 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి అక్రమంగా తెచ్చిన గంజాయిని విక్రయిస్తూ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ ముఠా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నగరంపాలెం అంకమ్మ నగర్ సమీపంలోని ఖాళీ స్థలంలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రెండో కేసులో, విఐపి, రోడ్ పరిధిలోని కృష్ణబాబు కాలనీ వద్ద ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 3.2 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఆర్థిక లాభాల కోసం గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న సమయంలో పోలీసులు దాడి చేసి నిందితులను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో మరికొందరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ పేర్కొన్నారు.గడచిన మూడు నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా 46 గంజాయి కేసులు నమోదు చేసి 217 మందిని అరెస్ట్ చేశామని, ఈ కేసుల్లో 78 కేజీల గంజాయి, లిక్విడ్ గంజాయి, ఎండి ఎం ఏ డ్రగ్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. ఇప్పటికే పలువురిపై పీడీ యాక్ట్, పి ఐ టి –ఎన్ డి పి ఎస్ చట్టాల అమలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు సంకల్పం కార్యక్రమం ద్వారా కాలేజీలు, స్కూళ్లలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కేసుల దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన నగరంపాలెం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.



# ఉద్యమ కారిణి ఐశ్వర్య పై అనుచిత వ్యాఖ్యలు పై ఖండన.........




**కాట్రేనికోన ప్రజాజ్యోతి :10 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఇటీవల పిఠాపురం లో దళితులపై జరిగిన దాడులు పై సోషల్ మీడియా లో ప్రశ్నించిన బొజ్జా. ఐశ్వర్య పై అసభ్యపదజాలం తో దూషించిన బాలుయాదవ్ పై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదుచెయ్యాలని కాట్రేనికోన మండల మాలమహానాడు జె. ఏ. సి. డిమాండ్ చేసింది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా అని కనీసజ్ఞానం లేకుండా తీవ్ర మైన పదజాలం తో సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడిన బాలు యాదవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కాట్రేనికోన పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు... ఈ కార్యక్రమం లో మాలమహానాడు నాయకులు వడ్డి. శ్యామ్ ప్రసాద్, నందిక. శ్రీనివాస్, అయితాబత్తుల.శ్రీనుబాబు, పెయ్యాల. సిద్దు, వాకపల్లి. వెంకటేశ్వరరావు, జొన్నాడ. వీరాస్వామి, గిడ్ల. గణేష్,మోరంపూడి. రాజేంద్రప్రసాద్, కుంచె. గజినీ, పాము. శ్రీను,కాట్రూ. బీముడు, తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల సంక్షమానికి సీనియర్ సిటిజన్ యాక్ట్

## – సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కల్పించిన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న



**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మెంటెనైన్స్ ,వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ ,సీనియర్ సిటిజన్ యాక్ట్ పై మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ,జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ యాక్ట్ ద్వారా వృద్ధ తల్లిదండ్రులు , వృద్ధుల సంక్షమానికి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించిందన్నారు. సీనియర్ సిటిజన్లను ప్రోత్సహించాల్సిన భాధ్యత పిల్లలు , వాళ్ల వారసులదే అని స్పష్టం చేశారు. వృద్ధుల ఆస్తుల విషయంలో మోసం ,నిర్లక్ష్యం జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని ,వృద్ధుల గౌరవం , భద్రత ,జీవన హక్కులను కాపాడటమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ వృద్ధుల పట్ల భాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కంచరాన రమణమూర్తి , కెంబూరీ కృష్ణారావు ,బ్రహ్మాజీ ,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వాతావరణంలో అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు




**బాపట్ల జనవరి 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రేపల్లె పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆత్మీయ సోదరుల సమక్షంలో జరిగిన వేడుకలకు రాజకీయ ప్రముఖులు హాజరై మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కలిసి పాల్గొని, మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను సాదరంగా అభినందించారు. ప్రజాసేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షంచారు.వేడుకల సమయంలో నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొనగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షమంపై నేతల మధ్య చర్చలు కూడా జరిగాయి.

# బాధితులకు10,000 ఆర్థిక సహాయం అందించిన ఆవుల వాసు



**విడవలూరు జనవరి10 ప్రజాజ్యోతి :** మండలంలోని రామతీర్థం పంచాయతీ రామలింగాపురం గ్రామం లో ఓ ఇంట్లో జనవరి 31 వ తేదీ రాత్రి పామాంజి గోవిందు సుజాతమా ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగింది. ఈ విషయం మేరకు టీడీపీ నాయకుడు ఆవుల వాసు ఆ కుటుంబం ని శనివారం రాత్రి పరామర్శించి 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఏ అవసరం వచ్చిన అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చి ఎమ్మెల్యే దృష్టి కి ఆ కుటుంబం పరిస్థితి తీసుకొని వెళ్లి అన్ని సహాయం చేపిస్తామని అన్నారు.

# మడకశిరలో అగ్నిప్రమాదం

**450 చెట్లు బూడిద, రూ.5 లక్షల నష్టం**

**గుర్తుతెలియని అగ్గిపుల్ల.. మంటల ముప్పు**



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 10: నియోజకవర్గ ఇన్చార్జ్ :** మడకశిర పట్టణంలోని శనివారం తెల్లవారుజామున సంత మార్కెట్ వద్ద ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గుర్తుతెలియని వ్యక్తులు బీడీ కాల్చి అగ్గిపుల్లను పడేయడంతో మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు 450 చెట్లు పూర్తిగా కాలిపోయాయి.ప్రమాద సమయంలో మార్కెట్ ప్రాంగణంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినప్పటికీ, ఆస్తినష్టం మాత్రం భారీగానే నమోదైంది. బాధితుడు రవి అనే రైతుకు ఈ ప్రమాదం వల్ల సుమారు రూ.5 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు సమాచారం. కాలిపోయిన చెట్లు అతని వ్యవసాయ వ్యాపారానికి కీలకమైనవని తెలిసింది.స్థానికులు మంటలను అదుపు చేయడానికి యత్నించినప్పటికీ, మంటలు వేగంగా వ్యాపించడంతో చెట్లను రక్షంచలేకపోయారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ ప్రారంభించినట్లు సమాచారం. బాధితుడికి న్యాయం చేయాలని, నష్టం పూడ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# కె ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం.



**ముత్తుకూరు, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం కృష్ణపట్నం గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం జరిగింది. అగానీ కృష్ణపట్నం పోర్టు, ఏకేపీఎల్ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ సహకారంతో జరిగిన ఈ పశు వైద్య శిబిరంలో 74 పశువులకు ఉచిత వైద్య సేవలు చేశారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కార్యక్రమం యొక్క ఏర్పాట్లు చూశారు. ఆయనతోపాటు ముత్తుకూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ సునీల్ ఉన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ, మాజీ ఎంపీటీసీ శివరామ ప్రసాద్ శర్మ, విచ్చేశారు. పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల, పశు వైద్యులు పశువులకు వైద్యం చేశారు. కొన్ని పశువులకు మందులు అవసరమని గుర్తించి యజమానులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి :** జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలు అయిన శ్రీ సూర్య విద్యా సంస్థల అధినేత శ్రీ వీరబాబు గారు భోగి, సంక్రాంతి,మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యారంగంలో నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా శ్రీ సూర్య విద్యా సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో సంస్థల అభివృద్ధికి అండగా నిలుస్తూ, విశ్వాసంతో తమ పిల్లలను చదివిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, అలాగే ఆయా గ్రామాల ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సంస్థల పురోగతికి ప్రజల సహకారం ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని, భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యా ప్రమాణాలు, సదుపాయాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వీరబాబు గారు తెలిపారు. పండుగల సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని వారు ఆకాంక్షంచారు.

# సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీలు



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం నందు సంక్రాంతి పండగను పురస్కరించుకొని డోన్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు డోన్ పట్టణంలోని ఆర్ ఌ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియ జేశారు.ఈ పోటీల్లో పాల్గొని ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి మూడు స్థానాలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లను ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు డోన్ డీఎస్పీ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.ముగ్గుల పోటీలో పాల్గొనే వారు అవసరమైన ముగ్గులు, రంగులు తదితర సామగ్రిని స్వయంగా తీసుకురావలసి ఉంటుంది.సంక్రాంతి పండుగ వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# అభాగ్యులకు అండగా నిలుస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్.

**చదువుకు పేదరికం,అడ్డుకాకూడదు.బద్దే నాయక్.**

**విద్యార్థినులకి ఫీజు చెల్లింపు,అన్నదానానికి ఆర్థిక సాయం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.**

**కళ్యాణదుర్గం : జనవరి 10,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :**కళ్యాణదుర్గం పట్టణ పరిసర ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న విద్యార్థులను ఆదుకుంటూ,సామాజిక సేవా కార్యక్రమాల్లో తమదైన ముద్ర వేస్తూ,ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ నేడు మానవత్వాన్ని చాటుకుంటున్నారు.శనివారం పట్టణంలోని పలువురు విద్యార్థులకు మరియు సేవా కార్యక్రమాలకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆర్థిక సాయం అందజేశారు.చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో భాగ్యశ్రీ జిఎన్ఎం కోర్సు చేస్తున్న కళ్యాణదుర్గం పట్టణం సిద్దప్ప వంక ఏరియాకు చెందిన నిరుపేద విద్యార్థిని భాగ్యశ్రీ అనంతపురంలోని ఆదర్శ నర్సింగ్ కళాశాలలో జిఎన్ఎం ద్వితీయ సంవత్సరం చదువుతోంది.ఫీజు చెల్లించలేక గత నాలుగు నెలలుగా ఇంటి వద్దనే ఉన్న భాగ్యశ్రీ పరిస్థితిని జోసెఫ్ కిషోర్ ద్వారా తెలుసుకొని స్పందించారు.దీనిపై స్పందించిన ట్రస్ట్,కళాశాల పేరు మీద రూ.17,000/- రూపాయల చెక్కును అందజేసి ఆమె చదువు కొనసాగేలా సాయం అందించారు.విద్యార్థులకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.మరో విద్యార్థిని మల్లీశ్వరి ( జిఎన్ఎం ) శెట్టూరు మండలం మాకొడికి గ్రామానికి చెందిన మల్లీశ్వరి కూడా అదే నర్సింగ్ కళాశాలలో చదువుతోంది.ఆమె ఫీజు నిమిత్తం రూ.18,000/- రూపాయల చెక్కును అందజేయడమే కాకుండా,ఆమె కోర్సు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును ట్రస్ట్ భరిస్తుందని ప్రకటించి పెద్ద మనసు చాటుకుంది.బి. హరీష్ ( డిగ్రీ ) కళ్యాణదుర్గం ఎస్సీ కాలనీకి చెందిన హరీష్,శ్రీ వివేకానంద కళాశాలలో ఇంటర్ పూర్తి చేసినా ఫీజు బకాయిల వల్ల సర్టిఫికెట్లు అందలేదు.డిగ్రీ అడ్మిషన్ కోసం సర్టిఫికెట్లు అత్యవసర మైన వేళ,స్థానిక యువకుడు రాజు విన్నపం మేరకు ట్రస్ట్ స్పందించింది.కళాశాల పేరు మీద 20,000/- రూపాయల చెక్కును అందజేసి హరీష్ ఉన్నత చదువులకు మార్గం చూపుతూ సహాయం అందించింది. జాతరలో అన్నదానానికి సహకారం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామంలో ఈ నెల 12వ తేదీన జరగనున్న జాతరకు వచ్చే నిరుపేద భక్తుల కోసం గ్రామ యువకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ పుణ్యకార్యానికి సహకరించాలని కోరగా ట్రస్ట్ తరపున 20,000/- రూపాయల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో యువకులకు అందజేశారు.పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ,సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ట్రస్ట్ సభ్యులను స్థానికులు అభినంది స్తున్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి అబ్దుల్ వాహబ్, సభ్యులు తిప్పేస్వామి,రాము,చిరంజీవి,మహేష్,మురళి,చైతన్య, జోసెఫ్ కిషోర్,బేరిలా రాజు,కోడిపల్లి గ్రామ యువకుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.







# సంక్రాంతి సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలకు పలు సూచనలు జారీ చేసిన ఎస్. ఐ సత్యన్నారాయణ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** సంక్రాంతి సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణతెలిపారు.విలువైన వస్తువులు డబ్బులు, బంగారం, వెండి అభరణాలను బ్యాంక్ లాకర్ లో భద్రపరుచుకోవాలన్నారు.ఇంటి ముందు తలుపులకు, ప్రధాన ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టమ్ ఎల్.హెచ్.ఎం.ఎస్ తో పాటు, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వాహనాలను ఇంటి లేదా పార్కింగ్ లోనే నిలపాలని , చక్రాలకు, చైన్, సెంట్రల్ లాక్ సిస్టమ్ అమర్చుకోవాలన్నారు. మీ టూ వీలర్లకు జిపిఎస్ ట్రాకర్ని అమర్చుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రయాణపు తాలూకు వివరాలను స్టేటస్ గా పెట్టడం సి.సి కెమెరాలను అమర్చుకుని, ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పర్యవేక్షంచాలన్నారు.ఊరికి వెళ్ళే విషయాన్ని అపరిచితులతో పంచుకోవద్దని ,అనుమానితులు ఎవరైనా మీ కాలనీలో తిరుగుతున్న ఏదైనా అత్యవసర సమయములో పొందూరు పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 112 కు కాల్ చేయాలని తెలిపారు. సంక్రాంతి సమయంలో ఎటువంటి పేకాట కానీ ,కోడి పందేలు గానీ ఆడరాదని , అలా చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 మంది ఆడపిల్లలకు సుకన్య సంరక్షణ యోజన ఖాతాల ప్రారంభం.

**ఎమ్మెల్యే కుమార్తె చిర్రి కీర్తన చేతుల మీదుగా పోస్టల్ అధికారులకు నగదు అందజేత.**

**ఆడపిల్లల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తు భద్రతే నా జీవిత లక్ష్యం.**

**ప్రతి ఆడపిల్ల తన కాళ్లపై తాను నిలబడేలా చేయడమే మా ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యం.”**

**చిర్రి బాలరాజు, ఎమ్మెల్యేలి**



**జనవరి 10..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :**ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా - సుకన్య సంరక్షణ యోజన ఖాతాల ప్రారంభంఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పేద కుటుంబాల్లో వెలుగులు నింపేలా సాగాయి. చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీలుగుమిల్లి మండలానికి చెందిన 50 మంది ఆడపిల్లల పేరిట సుకన్య సంరక్షణ యోజన ఖాతాలను ప్రారంభించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేశారు.

**లబ్ధిదారులు.:** జీలుగుమిల్లి మండలానికి చెందిన 50 మంది పేద బాలిక పేరిట 10,000 రూ..లతో పోస్టల్ ఖాతాల ప్రారంభం.ఎమ్మెల్యే కుమార్తె చిర్రి కీర్తన ఈ నిధులను పోస్టల్ అధికారులకు అందజేశారు.ఎమ్మెల్యే తండ్రి చిర్రి కృష్ణయ్య మరియు పోస్టల్ శాఖ అధికారులు.”ఆడపిల్లల విద్య, భవిష్యత్తు భద్రతే నా జీవిత లక్ష్యం. పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉంది.” చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే, పోలవరం.ఈ చొరవ వల్ల ఆ 50 మంది బాలికలకు ఉన్నత చదువుల సమయంలో లేదా వివాహ సమయంలో ఆర్థికంగా గొప్ప ఊతం లభిస్తుంది. ప్రజా ప్రతినిధులు ఇలాంటి నిర్మాణాత్మక సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి స్ఫూర్తిదాయకం.

# రైలులోనే డెకాయిటీ గ్యాంగ్‌కు షాక్

**బాపట్ల పోలీసుల స్పెషల్ ఆపరేషన్ -- అభినందించిన ఎస్పీ**



**బాపట్ల జనవరి 10 హంస వాయిస్ జిల్లా ప్రతినిధి :** మహారాష్ట్రలో బ్యాంకు డెకాయిటీ చేసి నగదుతో పరారవుతున్న ముఠాకు బాపట్ల జిల్లా పోలీసులు రైలులోనే షాక్ ఇచ్చారు. కృష్ణ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు సభ్యులున్న డెకాయిటీ గ్యాంగ్‌ను బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద మెరుపు వేగంతో అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.6.72 లక్షల నగదు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఘటన సమయంలో రైలులో ఉన్న ప్రయాణికులు పోలీసుల పనితీరుకు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర హింగోలి జిల్లాలోని సహకారి బ్యాంకు మేనేజర్ వద్ద నుంచి ఎనిమిది లక్షల రూపాయలు డెకాయిటీ చేసిన ముఠా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే స్పందించిన జిల్లా పోలీస్ యంత్రాంగం డీఎస్పీ స్థాయి అధికారులతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది.బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ల వద్ద నిఘా ఏర్పాటు చేసి, కృష్ణ ఎక్స్‌ప్రెస్‌ను ఏకకాలంలో తనిఖీ చేయడంతో ముఠా చిక్కినట్లు ఎస్పీ వివరించారు. పట్టుబడ్డ నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదును మహారాష్ట్ర పోలీసులకు అప్పగించనున్నట్లు తెలిపారు.పండుగ సీజన్ రద్దీలోనూ కేవలం మూడు నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన బాపట్ల పోలీసుల చాకచక్యాన్ని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో తక్షణమే స్పందించి, చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్ ని, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు ని, ఎస్ఐ విజయ్ కుమార్ ని, పోలీస్ సిబ్బందిని, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా గూటూరు వరలక్ష్మి జన్మదిన వేడుకలు..

**పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు..**

**కన్నబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు..**



**ఆత్మకూరు జనవరి 10,ప్రజా జ్యోతి:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుటూరు కన్నబాబు తల్లి గారైన వరలక్ష్మి 75వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామంలోని కన్నబాబు స్వగృహంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓపెన్ వేదికపై వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ,టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, సుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,గిరి ధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, రాపూరు సుందరరామిరెడ్డి, సన్న రవీంద్ర రెడ్డి తో పాటు కన్నబాబు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాలువాలతో, మెమెంటోలతో వరలక్ష్మమ్మ ను ఘనంగా సత్కరించారు.

# గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన అక్రమంగా తరలిస్తున్న బియ్యం, నూనె, గుడ్లు పట్టివేత





### వార్డెన్,హెచ్ ఎం లను సస్పెండ్ చేయాలని ఎస్టీ కమిషనర్ సభ్యురాలు సిఫార్సు

### వార్డెన్ పై సస్పెన్షన్ వేటు,హెచ్ ఎం కు షోకాజ్ నోటీసు

**వేలేరుపాడు :10 జనవరివేలేరుపాడు: ప్రజా జ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** వేలేరుపాడు మండలం లోని శివకాశీపురం గ్రామంలో గల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హాస్టల్ పరిధిలో జరిగిన అక్రమ బియ్యం రవాణా చర్చనీయాంశం అయింది. పాఠశాల ప్రాంగణం నుంచి శుక్రవారం రాత్రి అక్రమంగా బియ్యం,గుడ్లు, నూనె తదితర సరుకులు రవాణా చేస్తున్న కారును వేలేరుపాడు జనసేన పార్టీ నాయకులు గమనించి అడ్డుకున్నారు.కారు పరిశీలించగా సుమారు నాలుగు క్వింటాళ్లు బియ్యం,గుడ్లు, నూనెతో పాటు ఇతర ప్రభుత్వ సరుకులు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయమై హాస్టల్ వార్డెన్ భూక్య పోచమ్మ నుప్రశ్నించగా, తనకు ఈ వ్యవహారంపై ఏమీ తెలియదని సమాధానం ఇవ్వడం తో జనసేన నాయకులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేయడం జరిగింది. అనంతరం సీజ్ చేసిన సరుకులను సంబంధిత సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మ శనివారం సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పాఠశాల హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించిన కమిషనర్, వార్డెన్‌తో పాటు హై స్కూల్ హెచ్‌ఎమ్ లను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు.వెంటనే ఐ టీ డి ఏ పి ఓ రాములు నాయక్ వార్డెన్ ను సస్పెండ్ చేసి హెచ్ ఏం కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. హాస్టల్ సరుకులను అక్రమంగా తరలించడం పై తగు చర్యలకు పూనుకున్నారు.

# .ఆంధ్రప్రదేశ్ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసు జన్మదిన వేడుకలు ఘనంగా.





### గోదావరి వృద్ధాశ్రమంలో వృద్ధులు ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులను వృద్ధులు దీవించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

**జనవరి..10. ( ప్రజా జ్యోతి పోలవరం ప్రతినిధి ) :** పోలవరం మండలం ఆంధ్రప్రదేశ్ ట్రై కార్ చైర్మన్ బొరగం. శ్రీనివాసులు, పుట్టినరోజు వేడుకలను ఆయన నివాసంలో పోలవరం మండల టిడిపి అధ్యక్షులు మంగిన. వెంకటరమణ, (కొండ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా చైర్మన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు అభిమానులు కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,కుటుంబ సభ్యుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అలాగే టిడిపి మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం గోదావరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలను నాయకులు మండల అధ్యక్షులు స్వయంగా వడ్డించి ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదావరి వృద్ధాశ్ర మంలో వృద్ధులు ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులను వృద్ధులు దీవించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గు నపర్తి చిన్ని, ఐటీడీపీ మండల అధ్యక్షులు కోడి. శ్రీనివాసు, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని. రాంబాబు, గూటాల మాజీ మండల అధ్యక్షులు పాపోలు. గణపతి రత్తయ్య, కొత్త పట్టీసీమ సొసైటీ అధ్యక్షులు పూడి. వెంకట్రావు, కృష్ణారావు పేట సొసైటీ అధ్యక్షులు కొణతాల. ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, సర్పంచ్ సబ్బరపు. శ్రీరామమూర్తి, జనసేన వీర మహిళ మామిడిపల్లి. స్వాతి, నీటి సంఘం అధ్యక్షులు పాయం. సాయి, నునకాని. ధర్మేంద్ర, మాజీ ఏఎంసి డైరెక్టర్ కుంచె. దొరబాబు, టౌన్ ప్రెసిడెంట్ పోతుల. శ్రీను, కరబండి. నాగరాజు, పిల్లి నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల. వినోద్, పి.సత్యనారాయణ, ఆకుల. రాజా, పట్నాల. నారాయణరావు, జల్లేపల్లి. పెద్దబ్బులు, రెల్లి కొండబాబు, ఇల్లా. సత్యనారాయణ, కాప. రాంబాబు, కుడిదల. శ్రీను, జల్లేపల్లి. నరసింహారావు, రొంగల. అప్పారావు, ఏనుగుల. శ్రీనివాస్, బ్యాటరీల పోసి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమంలో సి. సి రోడ్డు భూమి పూజ

### పాల్గొన్న మంత్రి సోదరుడు లక్ష్మ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి :** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లి అభివృద్ధి కోసం దాదాపు 12 లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న సిమెంట్ రోడ్లకు టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మ ప్రసాద్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం పూర్తయిన అనంతరం నరసింహారాజు గారి పల్లెలో ఏర్పాటు చేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మప్రసాద్ రెడ్డి . హారతి పట్టి ఆశీర్వదించిన అనంతరంఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన మోహన్ , మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ , రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు , క్లస్టర్ కన్వీనర్ శంఖారప్ప జయరాం , లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మరాజు , చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి,మద్దిరేవు ల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి , సర్పంచ్ లక్ష్మనా రాయణ,టిడిపి సీనియర్ నాయకులు యాగంటి పాపయ్య, సిద్ధక వెంకటరామరెడ్డి, ధర్మరాజు,రామరాజు, శ్రీకాంత్ రాజు, వెంకట రాజు, రఘురామ రాజు,నరసరాజు,సుబ్బరాజు, ఓబులేసు,సంజీవరాజు, పీరయ్య, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య, మురికి నాటి వెంకటరమణ, యోగాంజుల్ రెడ్డి, నాగ మల్లయ్య నాయుడు, రెడ్డప్ప రెడ్డి, కిరణ్, బిజెపి కృష్ణయ్య, రిజ్వాన్, అచ్చిరాజు, సురేంద్ర రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, రహీం,టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్రగుంట్ల పోలీసుల సూచనలు

### సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు అనగా కోడిపంద్యాలు, పేకాట లు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసినబడుతాయి.

### అదేవిధంగా సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం..!

### ఎర్రగుంట్ల మండల ప్రజలకు పోలీసు వారి సూచనలు:

**జనవరి 10 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షమం. ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే, మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్, ఇతర అధికారుల నెంబర్లు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100/112 డయల్ కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్లలో సమాచారం, మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుంది.ముందుగా ఎర్రగుంట్ల మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

# అతిథి కాదూ ఆటగాడే! మైదానంలో దిగి యువతను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

### గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ ఉద్దేశం.

### క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, అవి యువతలో క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.

### ఆరోగ్యవంతమైన సమాజానికి క్రీడలే పునాది.” చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే



**జనవరి.. 10.. (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గోపాలపురం మండలం వేళ్ల చింతలగూడెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఆర్.ఎం ఫౌండేషన్ అధినేత మధు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యేల క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌కు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రత్యేక అతిథిగా హాజరై స్వయంగా మైదానంలోకి దిగుతూ క్రికెట్ ఆడి యువతకు ఉత్సాహం నింపారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు, యువత ప్రతిభకు ప్రోత్సాహం ఇవ్వాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువ క్రీడాకారులతో కలిసి బ్యాటింగ్ చేయడం, బౌలింగ్ చేయడం ద్వారా ఆటపై తన ఆసక్తిని చాటారు. ఎమ్మెల్యే ఆటతీరుకు ప్రేక్షకులు చప్పట్లతో హర్షధ్వానాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,“సంక్రాంతి పండుగ అనేది కేవలం పంటల పండుగ మాత్రమే కాదూ గ్రామీణ సంస్కృతి, ఐక్యత, స్నేహబంధాలను బలోపేతం చేసే మహత్తర పండుగ. గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి క్రమశిక్షణ, నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయి. క్రీడల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు.

## హైవే.. రద్దీ

విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. అయితే సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు 1 గంటలో చేరుకోవచ్చు. కానీ గత ఏడాది సంక్రాంతి సమయంలో భోగి ముందు రోజు 3-4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. ఇవాళ్టి నుంచే సెలువులు ప్రారంభమవుతుండటంతో ఈ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరం నుంచి తమ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు దానికి ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**ఈ మార్గాల్లో వెళ్తే సులువుగా :**

హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి, అద్దంకి నేషనల్ హైవేపై నుంచి వెళ్తుంటారు. ఒకవేళ వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. ఈ నార్కట్‌పల్లి మీదుగా వెళ్లడం వల్ల పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా, హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. అలాగే ఓఆర్‌ఆర్ మీదుగా వెళ్లాలనుకునే వారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది.

హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లే వారు ఓఆర్‌ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సిక్రింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ వైపు నుంచి కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే.

చౌటుప్పల్‌లో ప్రతి ఆదివారం సంత జరుగుతుంది. ఆరోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పండగ వేళ ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ద్వారా ప్రయాణం సాఫీగా సాగుతుంది.

# బిజినెస్

## అమెరికాకు ఏడీహెచ్‌డీ మాత్రలు: గ్రాన్యూల్స్

**ఢిల్లీ:** అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) చికిత్సలో ఉపయోగించే జనరిక్ యాంఫిటమైన్ ఎక్స్‌టెండెడ్ రిలీజ్ మాత్రలకు అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ యూఎస్‌ఎఫ్‌డీఏ నుంచి తాత్కాలిక అనుమతులు దక్కినట్లు గ్రాన్యూల్స్ ఇండియా తెలిపింది. తన అనుబంధ సంస్థ గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్‌కు 180 రోజుల మార్కెటింగ్ ఎక్స్‌క్లూజివిటీ అర్హతను యూఎస్‌ఎఫ్‌డీఏ ఇచ్చిందని కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా సీఎండీ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు. 5 ఎంజీ, 10 ఎంజీ, 15 ఎంజీ, 20 ఎమ్‌జీ డోసు మాత్రలకు సంబంధించిన అబ్రివియేటెడ్ న్యూ డ్రగ్‌అప్లికేషన్ (ఏఎన్‌డీఏ)కు తాత్కాలిక ఆమోదం లభించినట్లు వివరించారు.

## విమాన తయారీలోకి అదానీ గ్రూప్!




బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్, మనదేశంలో విమానాల రూపకల్పనకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకవసరమైన తుది అసెంబ్లీ లైన్ ఏర్పాటు చేయడం కోసం, అదానీ గ్రూప్‌తో ఎంబ్రాయర్, ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. భారత విమాన రంగంలోని భారీ అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం ఎంబ్రాయర్ గత అక్టోబరులో దిల్లీలో తన కార్యాలయాన్ని నెలకొల్పింది. ఎంబ్రాయర్‌తో ఒప్పందం ద్వారా భారత్‌లో విమానాల తయారీ రంగంలోకి అదానీ గ్రూప్ అడుగుపెట్టినట్లయింది. ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) ఏర్పాటు నిమిత్తం ఎంబ్రాయర్‌తో ఇటీవలే అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదానీ, ఎంబ్రాయర్‌ల నుంచి ఈ విషయంపై అధికారిక స్పందన రాలేదు. 'విమానయాన రంగంలో అతితక్కువ ప్రతిఫలం లభించే మార్కెట్లలో భారత్ ఒకటి. ఇక్కడ నిర్వహణ ఖర్చులు ఎంత తక్కువగా ఉండి, అంత ఎక్కువమందిని చేరవేయగలిగితేనే మనుగడ ఉంటుంది. 146 మంది ప్రయాణించేందుకు అనువైన తమ ఈ195-ఈ2 విమానం ఈ విపణికి ఎంతో అనువైనద'ని ఎంబ్రాయర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాల్ విలరాన్ తెలిపారు.


## సంపదలో 75% సమాజానికి ఇచ్చేస్తా

### కుమారుడి హఠాన్మరణం వేళ వేదాంతా అగర్వాల్ పునరుద్ఘాటన

వేదాంతా గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్, తన సంపదలో 75% కంటే ఎక్కువ మొత్తాన్ని సమాజానికి విరాళంగా ఇస్తానని పునరుద్ఘాటించారు. అమెరికాలో ఆయన కుమారుడు అగ్నివేశ్ ఆకస్మిక మరణం తర్వాత సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అనిల్ అగర్వాల్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. భారత్ స్వయం సమృద్ధిపై తన కుమారుడు ఎంతో నమ్మకంతో ఉండేవారని అనిల్ గుర్తుచేసుకున్నారు. మన దేశానికి లోటు ఏమీ లేదని.. ఏ విషయంలోనూ వెనకబడి ఉండకూడదన్నది అగ్నివేశ్ అభిప్రాయంగా వెల్లడించారు. 'దేశంలో ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదు. ఏ ఒక్కరికీ విద్య నిరాకరించరాదు. ప్రతి మహిళ సొంత కాళ్లపై నిలబడాలి. ప్రతి యువ భారతీయుడు అర్థవంతమైన పనిని పొందాలి అనే కలను మేము పంచుకునేవాళ్లం. మనం సంపాదించిన దానిలో 75% కంటే ఎక్కువ మొత్తాన్ని సమాజానికి తిరిగి ఇద్దామని అగ్నితో కలిసి వాగ్దానం చేశాను. నేను ఈ రోజు ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. మరింత సాధారణమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నా' అని అగర్వాల్ పేర్కొన్నారు. పలువురికి అందించిన సాయంతో, వారి అభ్యున్నతి రూపంలో అగ్నివేశ్ జీవించే ఉంటారన్నది తన ఆలోచనగా అనిల్ తెలిపారు. అగ్నివేశ్ మరణించిన రోజును తన జీవితంలో 'చీకటి' దినంగా ఆయన అభివర్ణించారు. స్కీయింగ్ ప్రమాదంలో గాయపడిన అగ్నివేశ్ న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రమాదం నుంచి అతను బయటపడినట్లే భావించామని అనిల్ అగర్వాల్ వివరించారు. ఈ సమయంలో కార్డియాక్ అరెస్ట్ ఆయన ప్రాణాలను బలిగొందన్నారు. 'బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను వర్ణించడానికి పదాలు లేవు, ఒక కొడుకు తన తండ్రి కంటే ముందే చనిపోకూడదు. ఈ నష్టాన్ని మేము ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాం' అని అనిల్ అగర్వాల్ వెల్లడించారు.

# త్వరలో జియో మెగా పబ్లిక్ ఇష్యూ..

## ఈ ఏడాదే ఐపీవోకు రానున్న సంస్థ




**న్యూఢిల్లీ :** భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు రిలయన్స్ జియో సిద్ధమవుతున్నది. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ఈ టెలికాం సంస్థ.. ఈ ఏడాది ఎలాగైనా పబ్లిక్ ఇష్యూకు రావాలన్న అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తున్నది. నిజానికి 2019లోనే జియో ఐపీవోకు ముకేశ్ ప్రణాళికలు వేశారు. అయితే కంపెనీ విలువ పెరిగేదాకా ఆగితే మంచిదన్న అభిప్రాయాలతో వెనకకు తగ్గారు. అయితే ఇదే సరైన సమయమని ఇప్పుడు భావిస్తున్న అంబానీ.. ఈ సంవత్సరం ప్రథమార్ధంలో జియో షేర్లను స్టాక్ మార్కెట్లలోకి ఎక్కించాలని చూస్తున్నారు. కాగా, పబ్లిక్ ఇష్యూలో 2.5 శాతం వాటాను విక్రయించాలని యోచిస్తున్నట్టు సమాచారం. దీని విలువ ఏకంగా రూ.40,000 కోట్లపైనే (4.5 బిలియన్ డాలర్లు) కావడం గమనార్హం. ఇప్పటిదాకా ఈ స్థాయిలో నిధుల సమీ కరణ అనేదే జరుగలేదు. దీంతో పబ్లిక్ ఇష్యూలలో జియో ఐపీవోను బాహుబలిగా అభివర్ణిస్తున్నారంతా. అన్నీ కుదిరితే జూన్‌కల్లా జియో ఐపీవో రావచ్చన్న అంచనాలైతే ఉన్నాయి.

**రూ.16.2 లక్షల కోట్లుగా..**

ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జెఫ్రీస్.. గత ఏడాది నవంబర్‌లో రిలయన్స్ జియో విలువను రూ.16.2 లక్షల కోట్లు (180 బిలియన్ డాలర్లు)గా అంచనా వేసింది. దీని ప్రకారం ఐపీవో ద్వారా అమ్మాలనుకుంటున్న 2.5 శాతం వాటా విలువ 4.5 బిలియన్ డాలర్లుగా తేలుతున్నది. డాలర్‌తో పోల్చితే ప్రస్తుతం రూపాయి మారకం విలువ ప్రకారం.. ఇది రూ.40,000 కోటపైనే. అయితే కొన్ని బ్యాంకులు జియో వ్యాపారం విలువను 200 బిలియన్ డాలర్ల నుంచి 240 బిలియన్ డాలర్ల వరకు లెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే పబ్లిక్ ఇష్యూలో నిధుల సమీకరణ ఎంత? ఉంటుందన్న దానిపై ఇప్పుడే స్పష్టత రాకుండా ఉన్నది. ఐపీవో పరిమాణానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచీ అనుమతులు రావాల్సి ఉన్నదని అంటున్నారు.

**ఇప్పటికైతే హ్యుందాయ్ టాప్**

దేశంలో ఇప్పటిదాకా భారీ ఐపీవో రికార్డు దక్షిణ కొరియా ఆటో రంగ దిగ్గజం హ్యుందాయ్ పేరిటనే ఉన్నది. గత ఏడాది వచ్చిన ఈ పబ్లిక్ ఇష్యూ విలువ 3.3 బిలియన్ డాలర్లు. జియో ఐపీవో వస్తే.. ఇది రెండో స్థానానికే పరిమితం కావాల్సి ఉంటుంది. ఇక దేశవ్యాప్తంగా జియో వినియోగదారులు 500 మిలియన్లకుపైగానే ఉన్నారు. దేశీయ టెలికాం రంగంలో అగ్రగామి సంస్థగా కూడా కొనసాగుతున్నది. ఇప్పటికే కృత్రిమ మేధలోకీ ప్రవేశించిన జియో.. కేకేఆర్, జనరల్ అట్లాంటిక్, సిల్వర్ లేక్, ది అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ వంటి ప్రముఖ విదేశీ సంస్థాగత మదుపరుల నుంచి పెట్టుబడులనూ అందుకున్నది. ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ఎన్విదియాతో కలిసి జియో పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్‌తో జియో భాగస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నది విదితమే.

# ఇన్నోవా క్రిస్టా మరింత ప్రియం

**న్యూఢిల్లీ :** వాహన కొనుగోలుదారులకు టయోటా షాకిచ్చింది. ప్రీమియం ఎస్‌యూవీలైన ఫార్చ్యూనర్, ఇన్నోవా క్రిస్టా, హైక్రాస్ మాడళ్ల ధరలను రూ.74 వేల వరకు పెంచుతున్నట్టు తాజాగా ప్రకటించింది. వీటిలో ఇన్నోవా క్రిస్టా మాడల్ రూ.33 వేల వరకు పెంచుతుండగా దీంతో ప్రస్తుతం ఈ మాడల్ రూ.18.99 లక్షల నుంచి రూ.25.53 లక్షల లోపు దేశవ్యాప్తంగా లభిస్తున్నది. అలాగే ఇన్నోవా హైక్రాస్ మాడల్‌ను రూ.48 వేల వరకు సవరించడంతో దీని ధర రూ.19.15 లక్షల నుంచి రూ.32.38 లక్షల లోపు చేరుకున్నది. దీంతోపాటు ఫార్చ్యూనర్ రూ.74 వేలు, లెజెండరీ మాడళ్ల ధరలను రూ.71 వేలు వరకు సవరించింది. వీటి ధరలు రూ.34.16 లక్షల నుంచి రూ.49.59 లక్షల లోపు లభిస్తున్నాయి. కానీ, టైజర్, హైరైడర్, రుమియన్, హిలక్స్, క్యామ్రీ, వెల్‌ఫైర్, ల్యాండ్ క్రూజర్ 300 మాడళ్ల ధరలను యథాతథంగా ఉంచింది. మరోవైపు, హైక్రాస్, ఫార్చ్యూనర్ మాడళ్లను నిలిపివేసేయోచనలో సంస్థ ఉన్నట్టు తెలుస్తున్నది.



# ఈ ఐదుగురు ప్లేయర్లపైనే కళ్లన్నీ..

## గొంగడి త్రిషకు మంచి రోజులు వచ్చినట్లేనా?

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2026 టోర్నమెంట్‌కు శుక్రవారం తెరలేచింది. సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. ముంబై ఇండియన్స్‌పై గెలుపొంది శుభారంభం అందుకుంది.

**ఆర్సీబీ తరపున అరంగేట్రం**

నవీ ముంబైలో జరిగిన ఈ మ్యాచ్ ద్వారా ఆర్సీబీ తరపున ఇంగ్లండ్ మహిళా క్రికెటర్లు లారెన్ బెల్, లిన్సీ స్మిత్ అరంగేట్రం చేశారు. ఫాస్ట్ బౌలర్ బెల్ నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసి కేవలం 14 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీసింది. తద్వారా డబ్ల్యూపీఎల్‌లో తన ఆగమనాన్ని ఘనంగా చాటింది. మరోవైపు.. లెఫ్టార్మ్ పేసర్ లిన్సీ స్మిత్ మాత్రం రెండు ఓవర్లలో ఏకంగా 23 పరుగులు ఇచ్చి నిరాశపరిచింది. అయితే, అంతర్జాతీయ టీ20లలో సత్తా చాటిన ఈ ఇద్దరు ఎవరికి ఎవరూ తక్కువకారు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా లిన్సీ తిరిగి పుంజుకోగలదు. ఇందుకు గణాంకాలే కారణం.

**ఎన్ని వికెట్లు తీశారంటే**

బెల్ ఇప్పటికి 36 అంతర్జాతీయత టీ20లలో 50 వికెట్లు కూల్చగా.. లిన్సీ 22 మ్యాచ్‌లు ఆడి 6.6 ఎకానమీతో 22 వికెట్లు తీసింది. వుమెన్స్ 100లో బెల్ ఖాతాలో 60 (41 మ్యాచ్‌లలో), లిన్సీ ఖాతాలో 42 (37 మ్యాచ్‌లలో) వికెట్లు ఉన్నాయి ఇక బెల్, లిన్సీలతో పాటు మరో ముగ్గురు ప్లేయర్లు కూడా ఈసారి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వారు మరెవరో కాదు లిజెలి లీ, గొంగడి త్రిష, దీయా యాదవ్.





**లిజెలి**

సౌతాఫ్రికా ఓపెనింగ్ బ్యాటర్ లిజెలి లీ అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికి 82 మ్యాచ్‌లు ఆడింది. 33 ఏళ్ల ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ఖాతాలో 1896 పరుగులు ఉన్నాయి. ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి వైదొలిగినా.. తన విధ్వంసకర బ్యాటింగ్ కారణంగా గత దశాబ్దకాలంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. గతేడాది వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ లిజెలిని రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో ఇప్పటికి 104 మ్యాచ్‌లు ఆడి ఐదు సెంచరీలు బాది.. 2770 పరుగులు చేసిన లిజెలి డబ్ల్యూపీఎల్‌నూ వాచౌట్ ప్లేయర్.

**గొంగడి త్రిష**

తెలంగాణ ఆల్‌రౌండర్, టీమిండియా అండర్-19 స్టార్ గొంగడి త్రిష. అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన మహిళా క్రికెటర్‌గా ఆమె చరిత్రకెక్కింది. టాపార్డర్‌లో బ్యాటింగ్ చేయడంతో పాటు.. పార్ట్‌టైమ్ లెగ్ స్పిన్నర్‌గా రాణించడం ఆమెకు ఉన్న అదనపు బలం. అయితే, గత రెండు సీజన్లలో వేలంలో పేరు నమోదు చేసుకున్నా ఫ్రాంఛైజీలు ఆమెను పట్టించుకోలేదు. ఈసారి యూపీ వారియర్స్ మాత్రం రూ. 10 లక్షల కనీస ధరకు 20 ఏళ్ల త్రిషను కొనుగోలు చేసింది. కీలక మ్యాచ్‌లలో ఫియర్‌లెస్ క్రికెట్ ఆడగల సత్తా ఉన్న త్రిషకు ఒక్క అవకాశం వచ్చినా తనను తాను నిరూపించుకోగలదు. ఇప్పటి వరకు 33 టీ20 మ్యాచ్‌లు ఆడిన త్రిష 583 పరుగులు సాధించింది.

**దీయా యాదవ్**

పదహారేళ్ల దీయా యాదవ్‌ను రూ. 10 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. తద్వారా అత్యంత పిన్న వయసులో డబ్ల్యూపీఎల్ కాంట్రాక్టు పొందిన ప్లేయర్‌గా ఆమె చరిత్ర సృష్టించింది. అండర్ 15 వన్డే కప్‌లో డబుల్ సెంచరీ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించిన దీయా.. దేశీ టీ20 క్రికెట్‌లోనూ నిలకడైన ఆటతో ఆకట్టుకుంటోంది. ఈమె కూడా ఈసారి అరంగేట్రం చేసే అవకాశం ఉంది.

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ..

### అనుష్క అరంగేట్రం

డబ్ల్యూపీఎల్-2026లో భాగంగా నవీ ముంబై వేదికగా జరగుతున్న రెండో మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ జట్లు తలపడతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూపీ కెప్టెన్ మెగ్ లానింగ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. లానింగ్ యూపీ తరపున ఇదే తొలి మ్యాచ్ కావడం గమనార్హం. ఇంతకుముందు ఢిల్లీ క్యాపిటల్స్‌కు లానింగ్ సారథ్యం వహించింది. కానీ డబ్ల్యూపీఎల్-2026 వేలానికి ముందు ఢిల్లీ ఆమెను విడిచిపెట్టింది. దీంతో వేలంలోకి వచ్చిన లానింగ్‌ను యూపీ వారియర్స్ సొంతం చేసుకుని తమ జట్టు బాధ్యతలు అప్పగించింది. ఇక ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్లు సోఫీ డివైన్, జార్జియా వేర్‌హామ్ గుజరాత్ జెయింట్స్ తరపున అరంగేట్రం చేశారు. వీరిద్దరూ గత సీజన్ వరకు ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించారు. వీరితో పాటు అనుష్క శర్మ కూడా గుజరాత్ తరపున డెబ్యూ చేసింది.

**తుది జట్లు**



గుజరాత్ జెయింట్స్: బెత్ మూనీ (వికెట్ కీపర్), సోఫీ డివైన్, ఆష్లీ గార్డనర్ (కెప్టెన్), జార్జియా వేర్‌హామ్, అనుష్క శర్మ, కనికా అహుజా, భారతీ ఫుల్మాలి, కష్వీ గౌతమ్, తనూజా కన్వర్, రాజేశ్వరి గయక్వాడ్, రేణుకా సింగ్ ఠాకూర్ యుపీ వారియర్జ్: మెగ్ లానింగ్ (కెప్టెన్), ఫోబ్ లిచ్‌ఫీల్డ్, హర్లీన్ డియోల్, డియాండ్రా డాటిన్, కిరణ్ ప్రభు నవ్‌గిరే, దీప్తి శర్మ, శ్వేతా సెహ్రావత్ (వికెట్ కీపర్), సోఫీ ఎక్లెస్టోన్, ఆశా శోబన, క్రాంతి గౌడ్, శిఖా పాండే

# స్పోర్ట్స్

## సంజూ శాంసన్ కోసం రంగంలోకి యువీ!



టీమిండియా దిగ్గజ ఆల్‌రౌండర్‌గా యువరాజ్ సింగ్‌కు పేరుంది. టీ20 ప్రపంచకప్-2007, వన్డే వరల్డ్‌కప్-2011 టోర్నీల్లో భారత్ చాంపియన్‌గా నిలవడంలో అతడిది కీలక పాత్ర. పదిహేడేళ్లకుపైగా అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగిన యువీ.. తన కెరీర్‌లో 40 టెస్టులు, 58 టీ20 మ్యాచ్‌లు.. అత్యధికంగా 304 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 1900, టీ20లలో 1177 పరుగులు చేసిన ఈ లెఫ్టాండర్ బ్యాటర్.. వన్డేల్లో 14 శతకాల సాయంతో 8701 పరుగులు సాధించాడు. ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ ఖాతాలో 9 టెస్టు, 111 వన్డే, 28 టీ20 వికెట్లు ఉన్నాయి. ఐపీఎల్‌లోనూ 132 మ్యాచ్‌లు ఆడిన యువీ.. 2750 పరుగులు చేయడంతో పాటు.. 36 వికెట్లు కూడా తీశాడు. ఇంతటి అనుభవం గల యువీ దగ్గర పంజాబీ బ్యాటర్లు, టీమిండియా స్టార్లు శుబ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ శిక్షణ తీసుకున్నారు. అతడి మార్గదర్శనంలో వీరిద్దరు రాటుదేలారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ టీమిండియా విధ్వంసకర ఓపెనర్‌గా, ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా ఎదగడంలో యువీది కీలక పాత్ర. మరోవైపు.. గిల్ ఏకంగా టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ స్థాయికి ఎదిగాడు. ఇక యువీ శిష్యుల జాబితాలోకి తాజాగా సంజూ శాంసన్ కూడా చేరిపోయినట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టీ20 సిరీస్‌కు ఈ కేరళ వికెట్ కీపర్ బ్యాటర్ సన్నద్ధమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి సన్నాహకంగా సాగే ఈ సిరీస్‌లో సత్తా చాటి.. మెగా ఈవెంట్లోనూ మెరవాలని సంజూ పట్టుదలగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో యువరాజ్ సింగ్ మార్గదర్శనంలో నెట్స్‌లో సంజూ శ్రమిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో యువీ.. సంజూకు బ్యాటింగ్ పొజిషన్, టెక్నిక్స్ గురించి సలహాలు ఇస్తుండగా.. అతడు శ్రద్ధగా వింటున్నట్లు కనిపించిది. ఇది చూసిన నెటిజన్లు.. "క్రేజీ కాంబినేషన్.. సూపర్ భయ్యా" అంటూ కామెంట్లు చేస్తున్నారు. సంజూ శాంసన్ ఫ్యాన్స్ పేజీ నుంచి వచ్చిన ఈ వీడియోపై మరికొందరు మాత్రం.. "సూ×" కాదు కదా అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా న్యూజిలాండ్‌తో తొలుత మూడు వన్డేలు ఆడిన తర్వాత.. టీమిండియా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. జనవరి 11- 31 వరకు ఈ సిరీస్ నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఆ తర్వాత ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్-2026తో భారత జట్టు బిజీ అవుతుంది.

# 'రాజా సాబ్' టీం క్రేజీ నిర్ణయం.. నేటి నుంచి సినిమాలో 8 నిమిషాల అదనపు సీన్లు!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన భారీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. తొలి రోజు ఈ సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, వసూళ్ల విషయంలో మాత్రం ప్రభాస్ స్టామినా స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా నైట్ షోల నుంచి పుంజుకున్న ఈ చిత్రం, శనివారం నాటి అడ్వాన్స్ బుకింగ్స్‌లోనూ అదరగొడుతోంది. ఫాంటసీ, హారర్ కామెడీ మరియు సైకలాజికల్ థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ మూవీకి ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. కేవలం అభిమానుల అంచనాల వల్లే కొంత నెగిటివిటీ వినిపించినా, సాధారణ ప్రేక్షకులు మాత్రం మారుతి మార్క్ వినోదాన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వింటేజ్ ప్రభాస్‌ను గుర్తు చేస్తూ ఆయన పండించిన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ నేపథ్యంలో ప్రేక్షకులకు మరో సర్ప్రైజ్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. థియేటర్లలో నేటి నుంచి ప్రభాస్ 'ఓల్డ్ గెటప్'కు సంబంధించిన 8 నిమిషాల నిడివి గల అదనపు సన్నివేశాలను జోడిస్తున్నట్లు దర్శకుడు మారుతి ప్రకటించారు. టీజర్లలో చూసిన ఓల్డ్ లుక్ సినిమాలో లేకపోవడంతో కొంత అసంతృప్తిగా ఉన్న అభిమానుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పండుగ వాతావరణం, తోడుగా ఈ కొత్త సీన్స్ యాడ్ కావడంతో ఈ వీకెండ్‌లో 'రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్‌లు హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో సంజయ్ దత్ కీలక పాత్రలో నటించాడు.

## వెంకటేష్-త్రివిక్రమ్ మ్యాజిక్ మళ్లీ మొదలైంది.. జెట్ స్పీడ్‌తో షూటింగ్ పూర్తి



టాలీవుడ్‌లో ప్రస్తుతం అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న కాంబోలలో విక్టరీ వెంకటేష్‌దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ జోడీ ఒకటి అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా ఏళ్లుగా ఈ ఇద్దరూ కలిసి సినిమా చేస్తారని వార్తలు వినిపించినప్పటికీ, ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదు. అయితే ఇప్పుడు ఆ నిరీక్షణకు ముగింపు పలుకుతూ వెంకటేష్, త్రివిక్రమ్ కలిసి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం 47' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాంబోపై ప్రేక్షకుల్లో ఇంతటి అంచనాలు ఏర్పడటానికి ప్రధాన కారణం వీరి గత అనుబంధమే. వెంకటేష్ హీరోగా తెరకెక్కిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సినిమాలకు త్రివిక్రమ్ కథ, మాటలు అందించి అవి ఎవర్‌గ్రీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్లుగా నిలిచాయి. విడుదలైన ఇన్నేళ్ల తర్వాత కూడా టీవీలో వస్తే తప్పక చూసే సినిమాలుగా అవి ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయాయి. ఆ కామెడీ టైమింగ్, భావోద్వేగాలు, కుటుంబ విలువలు కలిసి వచ్చిన మ్యాజిక్ మళ్లీ తెరపై చూడాలని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఇప్పుడు అదే కోరికను నెరవేర్చేలా 'ఆదర్శ కుటుంబం' ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాను దర్శకుడు త్రివిక్రమ్ అత్యంత వేగంగా పూర్తి చేయాలని గట్టి ప్లాన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా త్రివిక్రమ్ సినిమాలు షూటింగ్ పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతాయనే అభిప్రాయం ఉన్నా, ఈ సినిమాతో ఆ ఇమేజ్‌ను మార్చాలనే ఉద్దేశంతో ఆయన ముందుకెళ్తున్నారట. మే నెల కల్లా షూటింగ్ మొత్తం పూర్తి చేసి, సమ్మర్‌లోనే సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో షెడ్యూళ్లను కట్టుదిట్టంగా ప్లాన్ చేస్తున్నారని టాక్.

## మహేశ్ ఫ్యామిలీలో మరో హీరో



సూపర్‌స్టార్ మహేశ్ బాబు కుటుంబం నుంచి మరో హీరో వస్తున్నాడు. కొన్నిరోజుల క్రితమే ఈ ప్రాజెక్టుకి సంబంధించిన అధికారిక ప్రకటన రాగా ఇప్పుడు మహేశ్ చేతుల మీదుగానే ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అలానే చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పుకొచ్చారు. మహేశ్ కుటుంబం నుంచి త్వరలో చాలామంది వారసులు.. ఇండస్ట్రీలోకి రాబోతున్నారు. వాళ్లలో తొలుత జయకృష్ణ లాంచ్ కాబోతున్నాడు. ఇతడు మహేశ్ అన్న రమేశ్ బాబు కొడుకు. 'ఆర్ఎక్స్ 100' ఫేమ్ అజయ్ భూపతి తీస్తున్న 'శ్రీనివాస మంగాపురం' మూవీతో జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నాడు. రషా తడానీ హీరోయిన్. కొన్నాళ్ల క్రితమే షూటింగ్ మొదలు కాగా తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. బులెట్‌పై గన్ పట్టుకుని ఉన్న లుక్ బాగుంది. ఇందులోనే మోహన్ బాబు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారనే రూమర్ కొన్నిరోజుల క్రితం వచ్చింది గానీ గ్లింప్స్, టీజర్, ట్రైలర్ లాంటివి వస్తే ఆయన ఉన్నారా లేదా అనేది క్లారిటీ రానుంది. ఈ ఏడాదిలో మూవీ థియేటర్లలోకి రానుంది. ఎప్పుడు ఏంటనేది త్వరలో చెబుతారు.



# చిరంజీవి మూవీ.. ఒక్కో టికెట్ రూ.600

ప్రభాస్ 'రాజాసాబ్' చిత్రానికి తెలంగాణలో టికెట్ ధరలు పెంచినందుకే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు'కి పెంపు ఉంటుందా లేదా అని అందరూ మాట్లాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి జీవో వచ్చింది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. 11వ తేదీన వేసే ప్రీమియర్ల ఒక్కో టికెట్ రూ.600గా నిర్ణయించారు. అలానే 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు ఒక్కో టికెట్‌పై సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 'రాజాసాబ్'లానే దీనిపై కూడా ఎవరైనా న్యాయవాది పిటిషన్ వేసే అవకాశముంది. కాకపోతే ఈ రెండు రోజుల కోర్టు సెలవులు కాబట్టి సోమవారం నాడు ఇలాంటిది ఏమైనా ఉండే అవకాశముంది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాలో చిరంజీవి, నయనతార జంటగా నటించారు. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. భీమ్స్ సంగీతమందించగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కించారు. ఏపీలో జారీ చేసిన జీవో విషయానికొస్తే ముందు రోజు వేసే స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరని జీఎస్టీతో కలిపి రూ.500గా నిర్ణయించారు. జనవరి 11న రాత్రి 8గంటల నుంచి 10లోపు ఈ షోలు ఉంటాయి. ఆపై తొలి పదిరోజులపాటు టికెట్ ధరలను పెంచుకోవచ్చని ప్రభుత్వం అనుమతి వచ్చింది. సింగిల్ స్క్రీన్‌లలో టికెట్ ధరపై రూ.100, మల్టీప్లెక్స్‌లలో రూ.125 జీఎస్టీతో కలిపి పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. విడుదల మొదటిరోజు రాష్ట్రవ్యాప్తంగా 5 షోలు ప్రదర్శించవచ్చని జీఓలో పేర్కొంది.

# మలయాళ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు సిగ్గుపడిన శ్రీలీల..



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం నేడు (జనవరి 10) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ (సోదరి) లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,